★ ★ ★ Regd No. H. 203

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినప్ 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	రు. 58–00
6 నెలలకు	22–00	29–00
3 నెలలకు	11–25	14–50
నెలకు	3–75	5–00

విశాలాంధ్ర

నంపుటి 18 నంచిక 294] విజయవాడ 30—1—1969 గురువారం [6 పేజీలు 12 పై.

గౌతమి సంపులు
వాడి మా నోటి సమస్యలను తీర్చుకొనండి
నాందరు ఇంధనయిల్ ఇంజనీరింగ్ కంపెనీ
ఫోన్ నెం. 4839 & 4840

తెలంగాణాలోని ఆంధ్రుల భద్రత కోరుతూ సంపూర్ణ హర్తాళ్

విజయవాడ, బందరు, గుడివాడతదితరపట్నాలలో

విజయవాడ, జనవరి 29

తెలంగాణాలోని ఆంధ్ర ప్రాంతం ప్రజలపై జరుగుతున్న అత్యాచారాలకు అసమ్మతిగా నేడు విజయవాడ పట్టణంలో సంపూర్ణ హర్తాళ్ జరిగింది. తెలంగాణాలోని ఆంధ్ర ప్రాంతీయుల ధన, ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రదర్శకులు నినాదాలు చేశారు

రిక్షాలు, బస్‌లతో సహ ప్రయాణ సాధనాలన్నీ పట్టణంలో నిల్పివేయబడినాయి. కాఫీ హోటళ్ళు, భోజనశాలలుకూడా పూర్తిగా మూసివేశారు.

మూడు రోజులుగా ప్రారంభించిన నిరసన సమ్మెను విద్యార్థులు నేడుకూడా కొనసాగించారు. ఇలా వుండగా జిల్లాలోని విద్యాలయాలన్నింటినీ ఫిబ్రవరి 3 వ తేదీవరకు మూసివేస్తూ జిల్లా కలెక్టరు రాత్రి ఉత్తర్వులు జారీచేశారు.

తెలంగాణాలో దౌర్జన్యాలకు గురవుతున్న ఆంధ్రులపట్ల సానుభూతి సూచకంగా హర్తాళ్ జరపమని రాత్రంతా విద్యార్థులు లౌడ్‌స్పీకర్ల ద్వారా ప్రచారం చేశారు.

హర్తాళ్‌ను శాంతియుతంగా జరపవలసిందిగా విద్యార్థి యూనియన్ల కార్యకర్తలు మైక్‌లద్వారా కోరుతున్నారు.

ఆర్. టి. సి. బస్‌లు రద్దు

విజయవాడనుంచి జిల్లాలోని ఇతర ప్రాంతాలకు సైతం వెళ్ళవలసిన బస్‌లను నిలిపివేశారు. గుంటూరు, బందరు, గుడివాడ, తదితర పట్టణాలకు వెళ్ళవలసినప్రయాణీకులు దిక్కుతోచక వీధులో నిలబడిపోయారు. హోటళ్ళు మూతబడటంతో వారికి తిండికూడ దొరకక తీవ్ర ఇక్కట్లు ఏర్పడింది.

విజయవాడలోని ప్రయివేటు బ్యాంకులు మూతబడ్డాయి స్టేట్ బ్యాంకు, దాని బ్రాంచీలు కొద్దిగా పనిచేస్తున్నాయి.

బందరు, గుడివాడ పట్టణాలలో కూడా హర్తాళ్ జరుగుతున్నట్లు యిక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి, అక్కడ కూడా విద్యార్థులు ప్రదర్శనలు, నిరసన సభలు జరుపుతున్నారు.

విజయవాడలో ఆర్. టి. సి రీజినల్ వర్క్‌షాపుస్టోరు డిపోలను కూడా మూసివేశారు.

విద్యార్థులు నేడు అన్ని ప్రాంతాలనుండి దాదాపు 60 బస్సులలో పి. డబ్ల్యూ. డి గ్రౌండ్స్‌వద్ద సమావేశమై అక్కడినుండి బందర్ రోడ్ మీదూ ఏలూరు రోడ్డు సెంటరుకు వెళ్ళి అక్కడినుండి వన్‌టౌన్‌కు చేరి, కొత్త పేట మీదుగా లంబాడీపేటకు వెళ్ళి కొండచుట్టూ తిరిగి కృష్ణాబిడ్జివద్దకువచ్చారు. దాదాపు "కాకాని డౌన్‌డౌన్, చెన్నారెడ్డిడౌన్‌డౌన్, బ్రహ్మానందరెడ్డి డౌన్‌డౌన్, వెంగళరావు నశించాలి. ఆంధ్రుల ఐక్యత వర్ధిల్లాలి" అని విద్యార్థులు నినాదాలు చేశారు.

అక్కడనుండి కొన్ని బస్సులు విద్యార్థులతో తిరిగి సెంటరుకు వచ్చివేశాయి.

చెన్నారెడ్డి దిష్టిబొమ్మ దహనం

కె. బి. ఎన్. కళాశాల విద్యార్థులు నేడు సామారంగ్‌చౌక్‌వద్ద చెన్నారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కె. బి. ఎన్. కళాశాలకు ఎదురుగా శ్రీనివాస మహల్‌వద్ద కె.బి.ఎన్. కళాశాల విద్యార్థుల యూనియన్ కార్యదర్శి శ్రీ వి. రామకృష్ణ, విద్యార్థి శ్రీ ఎం. మోహనరాజులు నిరశన దీక్ష ప్రారంభించారు. నేటిసాయంత్రం కె. బి ఎన్. కళాశాల విద్యార్థులు పెరేడ్‌గ్రౌండ్సులో సభ జరిపి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించవలసిందిగా విద్యార్థులు నినాదాలు చేశారు.

కొన్ని బస్సులు కోదాడు పయనం

కొన్ని బస్సులు కోదాడుకు బయల్దేరి వెళ్ళాయి. వాటిలోకొందరు విద్యార్థులు వున్నారు. కోదాడులో సంఘటనలను గురించి ఇక్కడికి అందినవర్తమానంవల్ల ప్రజలలో ఉద్రిక్తత ఏర్పడింది.

తీవ్ర ఉద్రిక్తత

విజయవాడ అంతటా నేడు తీవ్రమైన ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది పట్టణంలోని ప్రధాన కూడలుల వద్ద ఎటుచూడ మంది మధ్యతరగతి - తదితర ప్రజలు గుమిగూడి తెలంగాణా ప్రాంతాల నుండి అందిన సమాచారాన్ని గూర్చి చర్చించుకుంటున్నారు. కొంగరి విద్యార్థులు తెలంగాణాలోని తమ బంధువులనుండి వచ్చిన లేఖలను చదివి వినిపించారు.

పేరు సి రి మీ లు బాసీలోబట్టి బిన్న ఎంటర్‌టైన్, హెయిర్ కటింగ్ సెలూన్ వద్దనుండి అన్నీ ఎండ్‌చేశారు ఇచ్చాయి. అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు మూసివేయబడ్డాయి

ఇతర ప్రాంతాలలో

విజయవాడ, బందరు, గుడివాడ, పటాణాలతో పాటు ఆంధ్రప్రాంతంలోని మరికొన్ని కేంద్రాల్లో కూడా విద్యార్థుల ప్రదర్శనలు జరుగుతున్నట్లు వార్తలందుతున్నాయి.

తిరువూరు తాలూకా కంభంపాడు గ్రామ హైస్కూలు విద్యార్థులు 27 వ తేదీ నుంచి ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని నిరసిస్తూ సమ్మె చేస్తున్నారు.

గుంటూరు తాలూకా మంగళగిరిలో నేడు రెండో రోజుకూడా విద్యార్థులు సమ్మెచేశారు. పట్టణంలో దుకాణాలన్నీ మూసివేయబడినాయి.

కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు జిల్లాలోని పెక్కు ప్రాంతాలలో హర్తాళ్ జరిగిందనీ అయితే ఎట్టి అవాంఛనీయ సంఘటనలూ వాటిల్లలేదనీ తెలియచేశారు.

నల్గొండలో సర్వేయర్ దుర్మరణం

నల్గొండ, జనవరి 29

నల్గొండలో డిప్యూటీసర్వేయర్‌గావున్న శ్రీ రంగాచార్యులు పై కొండదుండగులు సిన్న పెట్రోలుపోసి నిప్పు అంటించనందువల్ల గాయపడి, నేడుదయం మృతి చెందాడు.

పట్టణంలో 144వ సెక్షన్ అమలు జరిపారు.

సర్వే ఉద్యోగుల కుటుంబాల గురించి ఆందోళన

విజయవాడ, జనవరి 26

ఇక్కడిగలసర్వేశాఖఎస్.జి.వో.ల కేంద్ర కార్యాలయంవారు సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి మొదలైన ప్రాంతాలలో గల సర్వే ఉద్యోగుల కుటుంబాల గురించి ఆతురత చెలబుచ్చుతున్నారు. జిల్లా కలెక్టరు వద్దకు వెళ్ళి తమ కుటుంబాలకు అక్కడ తగు రక్షణ కల్పించడానికి వారిని సురక్షితంగా ఆంధ్ర ప్రాంతాలకు తీసుకురావడానికి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హైద్రాబాద్‌లో విద్యాలయాల మూత

హైద్రాబాద్, జనవరి 29

జనవరి 31 వ తేదీవరకు హైద్రాబాద్‌లోని విద్యాలయాలన్నింటినీ మూసివేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి నేడు ఉత్తర్వులు జారీచేశారు.

ప్రశ్నోత్తరాలు 15 నిమిషాల్లో ముగింపు

తమిళనాడ్ శాసనసభలో

మద్రాసు, జనవరి 29

నేడు తమిళనాడ్ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం 15 నిముషాలలోనే ముగిసింది. మొత్తం 11 ప్రశ్నలలో 7 ప్రశ్నలకు మాత్రమే జవాబివ్వబడినవి. ఆయా శాఖల మంత్రులు లేనందున నాలుగు ప్రశ్నలు వాయిదా వేయబడినవి.

నేడు కొద్ది ప్రశ్నలకు మాత్రమే జవాబివ్వబడినందుకు సభ్యులు విచారాన్ని వ్యక్తం చేశారు. తాను దాదాపు వెయ్యి ప్రశ్నలు ఇచ్చినప్పటికీ వాటిలో ఏదీ ప్రశ్నలు జాబితాలోనికి రాకపోవడం విచారకరమని కాంగ్రెసు విప్ శ్రీ కె. వినాయకన్ చెప్పారు. గత రెండు సంవత్సరాలనుండి తన ప్రశ్నలు జవాబుకు నోచుకోని మూలనే వున్నవని మరో సభ్యుడు ఫిర్యాదు చేశారు.

అనేక అనుబంధ ప్రశ్నం కారణంగా ఈ రోజుల్లో ప్రశ్నలు పరిమితంగా వుంటున్నాయని డిప్యూటీ స్పీకర్ శ్రీ కె. గోవిందన్ చెప్పారు. ఆయా శాఖలనుండి జవాబులు రావడంలో కూడా ఆలస్యం జరుగుతున్నదని. మొత్తం ప్రశ్నోత్తరాల సమయానికంతకు సరిపడే ప్రశ్నలను జాబితాలో చేర్చడానికి ముందు చర్యలు తీసుకో బడతాయని ఆయన హామీ యిచ్చారు.

కూనవరంలో హర్తాళ్

కూనవరం, జనవరి 29

భద్రాచలం డివిజన్‌ను తూర్పు గోదావరి జిల్లాలోనైనా కలపాలి. లేదా తెలంగాణా హక్కులనైనా వర్తింపచేయాలని కోరుతూ నేడు అమావస్యరోజు యిక్కడ పూర్తి హర్తాళ్‌ను పాటించారు.

ప్రజల కోర్కెను ప్రభుత్వం పెడచెవిని పెట్టినందుకు నిరసనగా నిరహారదీక్ష చేస్తున్న శ్రీ షమ్యుద్ అమ్మనెల్లా పరిస్థితి క్షీణిస్తూంది 12 పౌన్లు బరువు కోల్పోయారు. శ్రీ అనుసుల్లా పరిస్థితిని పరిశీలించేందుకు కనీసం అస్పత్రికో డాక్టరైనా లేదు ప్రజల డిమాండ్‌ను బలపరుస్తూ అన్ని షాపులను, బస్సు రూట్‌లను నిలిపివేశారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు నిరశనదీక్ష చేస్తున్న అనసుల్లాను పరామర్శించారు.

అరబ్బు మహిళల నిరశనదీక్ష విరమణ

జెరూసలెం, జనవరి 29

అరబ్బు భూభాగంపై ఇజ్రాయిల్ జరిపిన దుర్రాక్రమణకు నిరసనగా అరబ్బు మహిళలు క్రీస్తు సమాధియందు ప్రారంభించిన నిరశన దీక్షలో మరో 15 మంది మహిళలు నిన్న ఉదయం చేరారు.

నిన్న సాయంత్రం మూడవ రోజున వారందరూ తమ నిరశన దీక్షను విరమించారు.



తెలంగాణాలోని ఆంధ్ర ప్రాంతీయుల రక్షణ కోరుతూ, విజయవాడ హర్తాళ్ సందర్భంలో విద్యార్థులు జరిపిన బ్రహ్మాండమైన ప్రదర్శనలో ఒక భాగం.

రోడ్డు పై ఇతర వాహనాల రాక పోకలు పూర్తిగా బంద్ అయిపోయిన దృశ్యం.

శాంతి, భద్రతల రక్షణకు తీవ్ర చర్యలు : ముఖ్యమంత్రి హెచ్చరిక

హైద్రాబాదు, జనవరి 29

గత రెండు రోజులుగా రాష్ట్రంలో ఏర్పడిన అరాచక పరిస్థితులను నివారించి శాంతి, భద్రతల రక్షణకు తీవ్రచర్యలు తీసికుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం విడుదల సిచేన పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.

రాష్ట్రంలో శాంతిని కాపాడటానికి ప్రభుత్వం సర్వ శక్తులూ కృషి చేస్తుందని హామీ యిచ్చారు.

ఈ క్లిష్ట సమయంలో విద్యార్థులు, యువకులు క్రియాశీల పాత్ర నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

గత కొంది రోజులుగా రాష్ట్రంలో ఏర్పడిన ఆందోళనకర పరిస్థితి పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో జరిగిన దుర్ఘటనలకు సంఘ వ్యతిరేక శక్తులు కారణం అని చెప్పారు.

ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థుల నాయకులు, ఉస్మానియా విశ్వ విద్యాలయ యూనియన్ అధ్యక్షులుచేసిన ప్రకటనపట్ల హర్షం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ఐక్యతకు భంగకరంగా వ్యవహరించవద్దని ఈ నాయకులు కోరారు.

కృష్ణా కలెక్టర్ చే అఖిలపక్షసభ ఏర్పాటు

విజయవాడ, జనవరి 29

విజయవాడలో ప్రారంభమయిన విద్యార్థుల ఆందోళనవల్ల ఏర్పడిన పరిస్థితి గురించి చర్చించటానికి కృష్ణాజిల్లా కలెక్టరు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నారు.

వివిధ పార్టీల నాయకులలో పాటు సమ్మెకు నాయకత్వం సాగిస్తున్న విద్యార్థి నాయకులను కూడా కలెక్టర్ ఆహ్వానించారు.

వరంగల్‌లో గృహదహనాలు లూటీలు

వరంగల్, జనవరి 29

ఇక్కడి సంఘ విద్రోహక శక్తులు హనుమకొండలోని ఒక ఆంధ్రప్రాంతీయుని గుడిసెను జనవరి 28 మధ్యాహ్నం 2 గంటలకు నిప్పంటించారు.

అలంకార్ టాకీస్ ముందువున్న కిల్లీ దుకాణాన్ని కొద్దిగా నష్టపరిచారు

దుర్గాకాలమందిర్ సినిమా థియేటర్‌కు కొద్దిగా నష్టం కల్గించారు కోదన్ పెయింట్స్ నేతాజీ హోటల్‌ను పూర్తిగా దోచివేశారు.

అనంద్ అండ్ కంపెనీ, విజయ ఎలెక్ట్రికల్ భవనాన్ని లూటీచేసి దహనం గావించారు. రావు ఆర్థోగ్యారేక్‌స్టోరు, రావు ఆర్థోస్టోరును దహనం గావించారు.

స్టేషన్ రోడ్డులోవున్న తమ్మన నీతారామాంజనేయులు భవనం. గ్రెయిన్ మార్కెట్టు సమీపంలో గిడ్డంగిని పూర్తిగా దహనం గావించారు. పాపులర్ పాదుకుల దుకాణం. ఎవరెస్టు కూల్‌డ్రింక్స్‌ను పూర్తిగా లూటీ చేశారు.

వెంకటరమణ రంపపు మిల్లును తగులబెట్టేందుకు ప్రయత్నించి పోలీసుల జోక్యంవల్ల విఫలులైనారు.

కొన్ని లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం జరిగింది. సంఘ వ్యతిరేక శక్తులు ఆంధ్ర ఉద్యోగుల యిండ్లపై బడి లూటీ చేశారు. ఇన్ని దుర్ఘటనలు జరిగినా పోలీసులు అదుపుపెట్టలేక పోయారు. సాయంత్రము ఒక ఫైర్ యింజన్ మాత్రం మంటలార్పటానికి వచ్చింది. 144 వ సెక్షన్ అమలులో వున్నా దాని నెవరూ పాటించలేదు.

ఈ నెల 25 వ తేదీన అదనపు పోలీసు బలగాలు వచ్చాయి. నిన్నా, నేడు దుకాణాలు పూర్తిగా మూసివేయబడ్డాయి.

ఇంతవరకు 500 మంది సంఘవిద్రోహక శక్తులను అరెస్టు చేయటం జరిగింది.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై ఇటలీ, టర్కీ సంతకాలు

వాషింగ్టన్, జనవరి 29

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై ఇటలీ, టర్కీ దేశాలు నేడు సంతకాలుచేశాయి.

ఈ ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలలో ఇవి 86,87 వ దేశాలు.

గుంటూరులో ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

గుంటూరు, జనవరి 29

తెలంగాణాలోని ఆంధ్రులకు భద్రత కల్పించాలని కోరుతూ ప్రదర్శనలు జరుపుతున్న 10 వేలమంది ప్రజలు విద్యార్థులకు, పోలీసులకు నేడు గుంటూరులో పలు కేంద్రాల్లో ఘర్షణలు జరిగాయి. బ్రహ్మానందరెడ్డి స్టేడియంవద్ద పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు

విద్యార్థి ప్రదర్శనలపై లాఠీల ప్రయోగం జరుపుతున్నారు. పట్టణంలో పూర్తి హర్తాళ్ జరిగింది. దుకాణాలన్నీ బంద్ అయినాయి

జిల్లాలోని విద్యాలయాలను 3 వ తేదీ వరకూ మూసివేస్తూ జిల్లాకలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

గతమూడు రోజులుగా పట్టణంలో విద్యార్థులు సమ్మె చేస్తున్నారు

బ్రహ్మానందరెడ్డి స్టేడియం వద్దకు చేరిన విద్యార్థులు స్టేడియం గేటుమీదవున్న బ్రహ్మానందరెడ్డి పేరు లాగివేసి "ఆంధ్రస్టేడియం" అని అక్కడ వ్రాయాలని ప్రయత్నించారు

వెంకట్రావు అనే మెడికల్ కళాశాల విద్యార్థిని ఈ సందర్భంలో పోలీసులు అరెస్టు చేశారు.

రైళ్ళ రాకపోకల రద్దు

దక్షిణ మధ్యరైల్వే అధికారుల ప్రకటన

విజయవాడ, జనవరి 29

కొన్ని రైళ్ళ రాకపోకలను పూర్తిగా రద్దు చేస్తూ, మరికొన్ని రైళ్ళను పాక్షికంగానిలిపివేస్తూ దక్షిణమధ్యరైల్వే అధికారులు నేడొక ప్రకటన చేసినట్టు తెలుస్తోంది

కాకినాడ, మద్రాసు సర్కార్ ఎక్స్‌ప్రెస్ కాకినాడ, విజయవాడల మధ్య రద్దుచేశారు. ఈ ఎక్స్‌ప్రెస్ విజయవాడ, మద్రాసుల మధ్య నడుస్తుంది.

పూరి - హైద్రాబాద్ పాస్ట్ ప్యాసింజర్‌ను విజయవాడలో నేడు ఆపివేశారు.

రేపల్లె, తెనాలి, పెదవడ్లపూడి, మంగళగిరిలో విద్యార్థులు రైళ్ళను నిలిపివేస్తూ వుండటంవల్ల ఆ ప్రాంతాలలో ప్యాసింజర్ రైళ్లు రద్దుచేయబడ్డాయి.

రద్దు చేయబడిన ప్యాసింజరు రైళ్లు. నెం. 78 విజయవాడ-మద్రాసు ప్యాసింజర్, నెం. 407 408 రేపల్లె - గుంటూరు, నెం. 494 గుంటూరు-బందరు ప్యాసింజర్, గుంటూరు, విజయవాడల మధ్య రద్దు చేయబడింది.

నెం. 338 విజయవాడ - హైద్రాబాద్ ప్యాసింజర్, నెం. 409 రేపల్లె - గుంటూరు ప్యాసింజర్ రేపల్లె తెనాలిలో రద్దు చేయబడింది.

నెం. 492 బందరు. గుంటూరు ప్యాసింజర్ విజయవాడ, గుంటూరు-లో రద్దు చేయబడింది.

భారత్-పాకిస్తాన్ సైనిక వైషమ్యాలు

తనపాత్ర ఏమీలేదని పశ్చిమజర్మనీ బుకాయింపు

బాన్, జనవరి 29

భారత-పాక్ దేశాల మధ్య సైనిక ఉద్రిక్తతను పెంపొందించడానికి తాము పూనుకోబోమని యు. ఎన్. ఐ. వులేఖరికి యిచ్చిన యింటర్వ్యూలో నేడు పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి విల్లీ బ్రాండ్ తెలిపారు.

పాకిస్తాన్‌కు సైనిక విమానాలను తమ దేశం సరఫరా చేసిందని వచ్చిన వుకార్లు నిరాధారమైనవని ఆయన అన్నారు.

జెకోస్లొవేకియా ఎర్రిస్థుపై, భారత - పశ్చిమ జర్మనీ వ్యాపార అభివృద్ధిపై ఆయన కొన్ని ప్రశ్నలకు సరదాగా మిత్రుడు అన్నట్టు రోగ్యకారణంగా భారత - పాకిస్థాన్ ఎర్పడనను ఆయన రద్దు చేసుకున్నారు.

భారత్‌లోనూ, తూర్పు జర్మనీతోనూ వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధి చేసుకోవడంలో తమకేమీ అభ్యంతరం లేదనీ. వానిని రాజకీయ లక్ష్యాలకు వినియోగించుకున్నప్పటికీ తమ ప్రయోజనాల రక్షణ తప్పనిసరి అవుతుందని ఆయన అన్నారు.

భారత్‌తో ఆర్థిక సహకార సంబంధాలపై పశ్చిమజర్మనీ అధికప్రాముఖ్యతను యిస్తున్నదనీ. ఇది వాణిజ్య, అభివృద్ధి సాయం, భాగస్వామ్యంలో ప్రాజెక్టుల నిర్వహణ మున్నగు రూపాలలో వున్నదని ఆయన అన్నారు.

ప్రస్తుతం భారత్, జర్మన్ సంయుక్త భాగస్వామ్యంలో 300 పరిశ్రమలు నిర్వహింపబడుతున్నాయనీ అనియా మొత్తంమీద జర్మనీ పెట్టుబడుల్లో 40 శాతం జర్మన్ ప్రైవేటు పెట్టుబడులున్నాయని ఆయన తెలిపారు.

ప్రత్యేక తెలంగాణా వాదుల వెనుకగల అదృశ్య హస్తం?

హైద్రాబాద్, జనవరి. 28

తెలంగాణా రక్షణలు అమలు జరపాలన్న ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల ఆందోళన అఖిలపక్ష సమావేశం ఒప్పందం తదుపరి ఉపసంహరింపబడింది. తరువాత ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులలో ఒక వర్గానికి చెందిన నాయకులు ప్రత్యేక తెలంగాణా వాదాన్ని లేవనెత్తి ఆందోళన కొనసాగింపడానికి నిర్ణయించారు.

విప్లవసంఘ్ మద్దతుతో ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన శ్రీ మల్లికార్జున్ ఈ వర్గానికి నాయకుడు. జనసంఘ విభాగమైన విద్యార్థి పరిషత్ ఈ ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి వెనుక నుండి మద్దతు యిస్తూంది.

ప్రత్యేక తెలంగాణా కోరుతూ ఈ జనసంఘ్, విద్యార్థి పరిషత్తు వారు ఏర్పరచిన కార్యావరణ సంఘానికి శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షుడు.

శ్రీ వెంకటేశ్వరరావు ఎవరు?

అమెరికా గూఢచారిశాఖ సి ఐ. ఎ. నిధులు ముడుతున్న "నేషనల్ కౌన్సిల్ ఆఫ్ యూనివర్శిటీ స్టూడెంట్సు ఆఫ్ ఇండియా" కు అధ్యక్షుడు.

కాంగ్రెస్ మురా తగవులో పదవులు కోల్పోయిన కాంగ్రెస్ నాయకులు, జనసంఘ్, సి. ఐ ఎ, ఏజంట్లు వరకు ఈ విచ్ఛిన్న కార్యకలాపాలను రెచ్చగొడుతున్న దుష్టశక్తులలో ఉన్నట్లు భావించబడుతూంది.

అకస్మాత్తుగా విషమించిన అన్నాదురై ఆరోగ్య పరిస్థితి

రాష్ట్ర శాసనసభలో ఈ వార్త ప్రకటించగానే డి. యమ్. కె. సభ్యుల ఆక్రందన

మద్రాసు, జనవరి 29

కొద్దిరోజుల క్రితమే క్యాన్సర్ ఆపరేషన్ జరిగి నెమ్మదిగా కోలుకుంటున్న శ్రీ అన్నాదురై ఆరోగ్య పరిస్థితి నేటి ఉదయం వున్నట్లుండి అకస్మాత్తుగా విషమరూపం దాల్చింది.

శ్రీ అన్నాదురై తీవ్రమైన హృద్రోగంతో బాధపడ్డారని దానితో ఆయన హోరాహోరీ పోరాటం జరుపుతున్నారని ముఖ్యమంత్రికి చికిత్స చేస్తున్న వైద్యులు డా॥ సదాశివం పత్రికా విలేకర్లకు తెలియచేశారు.

ముఖ్యమంత్రి పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా వున్నదని వైద్య ప్రకటన తెలుపుతోంది.



రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ వి. ఆర్. నెడుంచెజియన్ నేటి ఉదయం శాసనసభలో శ్రీ అన్నాదురై పరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని ప్రకటించిన కొద్ది నిమిషాలలో అనంతరమే శ్రీ అన్నాదురై పరిస్థితి తీవ్రంగా వున్నట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ ఎస్. మాధవన్ ప్రకటించారు.

శ్రీ మాధవన్ ఈ వార్త సభలో ప్రకటిస్తున్నప్పుడు ఆయన గొంతు దుఃఖభారంతో పూడిపోయింది.

ఈ వార్త వినడంతోనే సభలో అనేక

(మిగతా 2 వ పేజీలో)

నందిగామలో హర్తాళ్

తెలంగాణాలో, ఆంధ్రులపై చేసే దౌర్జన్యాలను నిరసిస్తూ, నందిగామలో హర్తాళ్ జరిపి, రెండువేలమందితో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు.

ది 28-1-69 సాయంత్రం జరిగిన బహిరంగసభకు నందిగామ సర్పంచ్ శ్రీ సుంకర సుబ్బారావు అధ్యక్షత వహించారు. సభలో వివిధ పక్షములకు చెందిన శ్రీయుతులు కొమరగిరి కృష్ణమోహనరావు, దుర్గి హనుమంతరావు, కింతర్ల వెంకటరత్నం, శాసనసభ్యులు, మదుసిళ్ళబిట్టి, అడ్డుమిల్లి సూర్యనారాయణగార్లు, రామానుజాచార్యులు, సుంకర సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

సభలో "తెలుగు ప్రజల ఐక్యత వర్ధిల్లాలి" ప్రాంతీయ దురభిమానం నశించాలి, వేర్పాటు ధోరణులను నిరశించాలి. ప్రత్యేక తెలంగాణా కోరేవారిని నిర్బంధించాలి: తెలంగాణాలో వున్న ఆంధ్రులను హింసించడం అక్రమం" అని నినాదాలిచ్చారు.

విశాఖపట్నంలో విద్యాలయాల మూత

శాంతి, భద్రతల రక్షణ దృష్ట్యా, విశాఖపట్నంలో విద్యాలయాలన్నింటిని ఈరోజు నుంచి మూసివేశారు. నేటి సమ్మెను వైద్య కళాశాల విద్యార్థులు చేశారు.



విశాలాంధ్ర

1969, జనవరి 30 గురువారం

సమైక్యతకే హానికరం

ముక్కోటి ఆంధ్రుల సమైక్యతకు హానికరమైన ఘటనలు, ధోరణులు రాష్ట్రంలో తలఎత్తుతున్నాయి.

పది రోజులక్రితం తెలంగాణా రక్షణల అమలుపై అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవ నిర్ణయాలు చేసింది. వెనుకబడిన తెలంగాణాప్రాంతపు న్యాయమైనహక్కులను ఆ ఒప్పందం రక్షిస్తుంది.

ఆ ఒప్పందం పిమ్మటకూడా ప్రత్యేక తెలంగాణా పేరుతో కొందరు వేర్పాటు ఉద్యమాన్ని కొనసాగించటంతో నేటి దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

తెలంగాణాలోని ఆంధ్ర ఉద్యోగులపై కొందరు దుండగులు అత్యాచారాలు జరుపుతున్నారు, దౌర్జన్యంగా వారిని ఆ ప్రాంతం నుండి పంపించి వేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఆందోళన కరమైన పెక్కు వార్తలు వస్తున్నాయి.

ఈ దుశ్చర్యలను తీవ్రంగా గర్హిస్తున్నాము.

అఖిలపక్ష సమావేశంలో భాగస్వాములైన కొందరు కాంగ్రెసు నాయకులు, ఈ అదును చూచుకొని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న దుర్ఘటనల కన్నిటికీ వీరి చర్యలే మూలకారణం.

తెలంగాణా నిధులు వినియోగపడకుండా ఏండ్ల తరబడి పేరుకుపోవటానికి కాంగ్రెసు మంత్రివర్గానిదే బాధ్యత. తీరా పెద్ద ఆందోళన జరిగితే గాని, ఆ లోపాన్ని సవరించటానికి అంగీకరించక పోవడంలోనూ వారి వైఫల్యం కనిపిస్తున్నది. అఖిలపక్ష సమావేశ నిర్ణయాలు జరిగిన తర్వాత, గ్రామసీమలకు వెళ్ళి ప్రశాంత వాతావరణాన్ని కల్పించవలసిన బాధ్యత గల కాంగ్రెసు నాయకులు, ఆ పని చేయకపోగా, తమకుతామై ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం మరీ దారుణం. సహించరాని విషయం.

చైతన్యవంతులైన తెలంగాణా ప్రజానీకం, నైజాముకు దేశముఖ్‌లకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి, రక్తతర్పణచేసి వేలాది వీరులఆత్మాహుతి ఫలితంగావిముక్తిని సాధించుకున్నారు. విశాలాంధ్రను ఏర్పరచుకున్నారు. ఈ పురోగతిని అడ్డుకొని తిరిగి మధ్యయుగాల బానిసత్వానికి తెలంగాణా ప్రజలను నెట్టాలనే దుష్టశక్తులు మాత్రమే ప్రత్యేక తెలంగాణా. నినాదాన్ని చేపట్టాయి. తెలంగాణా రైతాంగం, కార్మికులు మధ్య తరగతివారు తదితరప్రజానీకం. ఈ వాస్తవాన్ని గుర్తించి, ప్రత్యేక తెలంగాణా నినాదంలోని బూటకత్వాన్ని బహిర్గతంచేయటం తక్షణకర్తవ్యం.

ప్రత్యేక తెలంగాణా వాదులకు పోటీగా, అఖిలపక్షసమావేశ నిర్ణయాలను త్రోసిపుచ్చాలనేవాదన ఆంధ్ర జిల్లాలలో తలఎత్తుతున్నది. ఈ ధోరణికూడా సరికాదు. అన్ని ప్రాంతాలకు, అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులు కుదుర్చుకున్న ఈ ఒప్పందాన్ని అమలుజరపాలి. ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు ఇది అత్యవసరం.

ప్రాంతీయ విద్వేషాన్ని రెచ్చగొడుతున్న ప్రత్యేక తెలంగాణావాదుల, ప్రచారాన్ని దుండగుల చర్యలను అదుపులో పెట్టటమే నేటి తక్షణకర్తవ్యం. ఈ కర్తవ్యంలో ప్రభుత్వం విఫలమౌతున్నందునే ప్రస్తుతంరాష్ట్రంలో అలజడి ఏర్పడుతున్నది.

వెంటనే ప్రభుత్వం కదలి తెలంగాణా ప్రాంతంలోని, ఉద్యోగుల రక్షణకై అక్కడ స్థిరపడిన ఆంధ్రుల ఆస్తిపాస్తుల రక్షణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

సింగరేణి కార్మికుల ధర్నా కొనసాగింపు : తరువుభత్యం సాధనకై

కొత్తగూడెం, జనవరి 28

తమకు న్యాయసమ్మతంగా రావలసిన కరువు భత్యాన్ని చెల్లించమని డిమాండ్ చేస్తూ జనరల్ మేనేజరు కార్యాలయం ఎదుట సింగరేణి బొగ్గుగనుల కార్మికులు నేటికి రెండు రోజులుగా ధర్నా సాగిస్తున్నారు.

నేటి ఉదయం ధర్నా ప్రారంభానికి ముందుగా వర్కర్సు యూనియన్ కార్యాలయంనుండి ఊరేగింపుగా కార్మికులు వచ్చారు.

కార్మికులతోపాటు కరువు భత్యం హక్కు సాధనకై ప్రధాన కార్యాలయం నిర్బంధించి కూడ ఈ ఆందోళనలో పాల్గొనడం ప్రత్యేక లక్షణం. ధర్నా చాలా శాంతియుతంగా సాగుతున్నది.

కార్మికుల భావాన్ని గమనించి జాప్యం లేకుండా కరువుభత్యం చెల్లించాలని మేనేజిమెంటును యూనియన్ నాయకులు కోరారు.

శ్రీ మహేంద్ర ఉద్బోధ

కార్మికులు తమ న్యాయమైన కోర్కెను సాధించు కొనేంతవరకు శాంతియుతంగా ధర్నా జరపాలని ఎ. పి. టి. యు సి కార్యదర్శి శ్రీ కె. యల్. మహేంద్ర కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. సింగరేణి గని కార్మికుల పోరాటానికి ఎ. పి. టి. యు. సి పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ యిచ్చారు.

హైదరాబాదులో విద్యార్థుల సమ్మె

హైదరాబాదు, జనవరి 28

నేటికి రెండు రోజులుగా హైదరాబాదులో అనేక ఉన్నత పాఠశాలల విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. నేడు యాకుత్‌పూరా రైల్వేస్టేషన్ వద్ద రైళ్ళపై రాళ్ళుదువ్వి రైల్వే ఆస్తులకు నష్టం కలిగించారు.

పలు ప్రాంతాలలో నిషేధాజ్ఞలను ధిక్కరించి విద్యార్థులు ఊరేగింపులు తీసిన సందర్భంగా విద్యార్థులకు,పోలీసులకు ఘర్షణలు జరిగాయి.

కళాశాలకు విద్యార్థులు చాలాతక్కువగా నేడు తరగతులకు హాజరయ్యారు తెలంగాణా ఆందోళనను రద్దుచేసినప్పటికీ కొన్ని విద్యాలయాలకు విద్యార్థులు హాజరు కావడంలేదని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

దళాలవారీగా నిరాహారదీక్షను నిన్నటి నుంచి సాగిస్తున్నారు.

ఖమ్మంలో విద్యార్థుల సమ్మె

గత శుక్రవారంనాడు సదాశివపేటలో పోలీసు కాల్పులకు గురై మృతిచెందిన వారికి సంతాప సూచకంగా ఖమ్మంలో కళాశాల విద్యార్థులు నేడు సమ్మె చేశారు.

ఇతర పాఠశాలల విద్యార్థులు తరగతులకు హాజరయ్యారు.

జిల్లా పరిషత్తు పాఠశాలలో పని చేస్తున్న 350 మందికి పైగా ముల్కీయేతర ఉపాధ్యాయులు, గుమస్తాలు, నర్సులు, విలేజి లెవల్ వర్కర్లతో సహా మొత్తం 800 మంది ముల్కీయేతరులు ఒప్పందాన్ని అనుసరించి ఆంధ్ర ప్రాంతానికి బదిలీ కానున్నారు.

ప్రత్యేక తెలంగాణా వాదం ప్రమాదకరం

హైస్కూలు విద్యార్థి నాయకుని విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 28

ప్రత్యేక తెలంగాణా వాదం ప్రమాదకరమైనదని, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఐక్యతను అది దెబ్బతీస్తుందని, అన్ని రంగాలతోనూ అభివృద్ధికి హానికరమని అందుచేత విద్యార్థులు ఆందోళనను విరమించాలని హైదరాబాద్ ముస్తాయిద్‌పురా ప్రభుత్వ హైస్కూలు విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి. శేఖర్ నేడిక్కడ ఒక ప్రకటనలో విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

అఖిలపక్షాలు ఆమోదించిన తెలంగాణా రక్షణల అమలుకు పోరాడటంతోపాటు విద్యార్థుల ఐక్యతను కాపాడాలని విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా రక్షణలఉద్యమం విరమింపబడింది. కళాశాల, హైస్కూళ్ళ విద్యార్థులు తమ తమ తరగతులకు హాజరవుతున్నారు. అయితే కొంత మంది స్వార్థపరులు, ఆంధ్ర వ్యతిరేక శక్తులు ప్రత్యేక తెలంగాణా పేరుతో ఆందోళనను కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణా వినాదం బాలాగ్రమాదకరమైనది.

లోటు బడ్జెట్ విధానానికి కేంద్ర ఆర్థిక శాఖ వైముఖ్యం

న్యూఢిల్లీ, జనవరి 28

చతుర్థ ప్రణాళిక కార్యక్రమాల అమలుకు గాను లోటు బడ్జెట్ విధానాన్నీ, నోట్ల ముద్రణాన్నీ అవలంబించడం పట్ల కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తన వ్యతిరేకతను ప్రకటించింది.

తద్విరుద్ధంగా ప్రభుత్వం పొదుపు పథకాల ద్వారా జాతీయాదాయాన్ని పెంచటం, అందుకై ప్రజలు క్రమశిక్షణతో, శక్తి సామర్థ్యాలను వినియోగించి, నిరంతర కృషి జరపటమొక్కటే మార్గమని ఆర్థిక మంత్రిత్వశాఖ అభిప్రాయపడుతుంది.

దేశాభివృద్ధి సాధనకై విదేశ రుణాలపైననే మనం ఆధారపడరాదు. స్వయం సమృద్ధి సాధన జాతీయ లక్ష్యం కావాలి. భారత దేశాభివృద్ధికై వెచ్చించబడిన మొత్తంలో సుమారు అయిదవ వంతు విదేశ రుణాల రూపంలో లభించిందని కూడ ఆర్థిక మంత్రిత్వశాఖ వివరించింది.

ప్రణాళికలు ప్రారంభమైన దరిమిలా వివిధ ఆర్థికరంగాలలో దేశం విశేషంగా బలపడిందనీ, అద్యతన భవిష్యత్తులో మనం స్వయం సమృద్ధిని సాధించగలమనీ ఆశింపవచ్చునని, ఈ సందర్భంగా ఎగుమతుల పెంపకం, దిగుమతుల తగ్గింపులకు విశేష ప్రాధాన్యం ఉన్నదనీ ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది.

మనం ఎగుమతిచేసే వస్తువుల నాణ్యతను పెంచటం, తక్కువ ధరలకు వాటిని సరఫరా చెయ్యగలగటం మూలంగానే మన ఎగుమతులు పెరిగి, దేశఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందనీ. మిక్కిలి అవసరమైన విదేశ మారకద్రవ్యం లభిస్తుందనీ కూడా ఆర్థిక మంత్రిత్వశాఖ అభిప్రాయపడింది.

మంగళగిరిలో శ్రీమతి స్వేత్లానా

మంగళగిరి, జనవరి 28

శ్రీమతి జోసఫ్ స్వేత్లానా నేడు మన్యాన్ని సందర్శించారు.

స్థానిక మహిళామండలి, ఇన్కమ్‌టాక్సు ఆమెకు ఘనమైన స్వాగతం యిచ్చాయి.

ఆ తరువాత ఇక్కడి పర్వతంపైనున్న దేవాలయాన్ని ఆమె సందర్శించారు.

స్థానిక గురుకులం ఆమె గౌరవార్థం అల్పాహార విందు చేశారు

యిక్కడినుండి ఆమె బ్రాహ్మణ కోడూరు వెళ్ళారు.

కరాచీలో మార్షల్ 'లా'

అయూబ్ వ్యతిరేక ఆందోళనలో యిప్పటికి 24 నిండు ప్రాణాలు బలి

కరాచీ, జనవరి 29

అయూబ్ విధానాలకు వ్యతిరేకంగా దేశమంతటా ప్రదర్శనలు, శాసనోల్లంఘనలు పెచ్చు పెరిగి, ప్రభుత్వ నిషేధాజ్ఞలను, కర్ఫ్యూ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా పాక్ ప్రజలు సాయుధ దళాలతో బాహాబాహీ పోరాటానికి సైతం తలపడుతుంతో కరాచీ తదితర నగరాలలో మార్షలీలా విధించే సూచనలు కన్పిస్తున్నాయి.

పెషావర్, కరాచీ, ఢాకా తదితర ప్రధాన నగరాలలో, ఎటువంటి అవాంతరాన్ని అయినా ఎదుర్కోటానికైనా సైనికదళాలు సర్వసన్నద్ధం చేశారు.

అయినా పెషావర్‌లో నేడు పూర్తిహర్తాళ్ జరిగింది. నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రదర్శనలు జరిగాయి. ఈరోజు ఒక్క పెషావర్‌లో 100 మందిని అరెస్టు చేశారు.

పెషావర్ నగరంలో చుట్టుపట్ల విద్యాలయాలను మూసివేశారు. గత బుధవారం తర్వాత యిప్పటికి 24 మంది కాల్పుల్లో మరణించారు. అనేకమంది గాయపడ్డారు. సుమారు 1000 మందికి పైగా అరెస్టయినారు.

పోలీసు అత్యాచారాలకు నిరసనగా కరాచీలో పత్రికా విలేకరులు 24 గంటలపాటు సమ్మె చేశారు. రావల్పిండి, లాహోర్‌లలో కూడా పత్రికా విలేకరులు పని చేయలేదు.

ఢాకా, లాహోర్, కరాచీలలో కర్ఫ్యూ గడువును పొడిగించారు.

ఢాకాలో తిరిగి నేడుకూడా నిషేధాజ్ఞలు ధిక్కరించి జరిపిన ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు జరిపారు.

పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ బెదిరింపు

పాకిస్తాన్ ప్రతిపక్ష పార్టీలు గనుక తమ ప్రస్తుత ఆందోళనను కొనసాగించితే ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామని పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ జనరల్ ముసా నేడు రేడియోద్వారా ప్రసంగిస్తూ బెదిరించారు.

శాంతి భద్రతలకు, ఆస్తుల భద్రతలకు ప్రమాదం వాటిల్లుతుంటే ప్రభుత్వం చూస్తూ కూర్చోదని అన్నారు.

దేశంలో అరాచక పరిస్థితిని సృష్టించటానికి కొన్ని శక్తులు యత్నిస్తున్నాయని చెప్పారు.

అస్గర్ ఖాన్ ఆందోళన

పాకిస్తాన్‌లో ప్రస్తుతం ఏర్పడిన తీవ్ర పరిస్థితుల పట్ల పాకిస్తాన్ వైమానిక దళాల మాజీ అధిపతి ఎయిర్‌మార్షల్ అస్గర్‌ఖాన్ నేడు తన తీవ్ర ఆందోళనను వ్యక్తంచేశారు.

నవాబ్‌షా (సింధ్) బార్ అసోసియేషన్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ప్రస్తుతం పాకిస్తాన్ అత్యంతక్లిష్టదశలోవుందని, నేటివరకూ మాలపై రానున్న 100 సంవత్సరాల దేశభవిష్యత్ ఆధారపడి వుంటుందని అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుందని ఈ పరిస్థితి నివారణకు తర్వలో తీసుకోవాలని అన్నారు.

భారత-సింహళ ఆర్థిక సహకార సంఘ సమావేశం

కొలంబో, జనవరి 28

భారత-సింహళ ఆర్థిక సహకార సంఘకారి సమావేశం జయప్రదంగా ముగిసినట్లు సింహళ అధికార వర్గాలు తెలియజేశారు.

సమావేశ నిర్ణయాలపై సింహళంలో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

భారతదేశానికి, సింహళానికి మధ్య చెల్లింపులలోగల వ్యత్యాసాలను అధిగమించేందుకు, భారతదేశం సింహళం నుండి అధికంగా సరుకులను ఖరీదు చెయ్యాలని తెలియజేశారు

అయితే, 1968 అక్టోబరు నుండి జనవరి వరకు భారత్‌లో సింహళ వ్యాపారం రు.105.4 మిలియన్‌లువున్నట్లు అది 1967లో అదే కాలంలో జరిగిన వ్యాపారాల కంటె సుమారు రు. 10.5 మిలియన్లు ఎక్కువఅనీ, అదేసమయంలో భారత్ సింహళంవద్దనుండి తక్కువ కొంటూంఎనీ సింహళ సెంట్రల్ బ్యాంక్ తెలియ జేసింది.

1968 లో వాణిజ్యం మొత్తంలోకి కాకుండా, వివిధ రకాల వాణిజ్యం కూడ పెరిగినట్లు తెలిసింది.

రైల్వే, రోడ్డు, రేవు అభివృద్ధి పథకాలు

త్వరలో ప్రపంచబ్యాంకు పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 28

నార్థన్ ప్రణాళికలోని రైల్వేలు, రేవులు, రోడ్డుల అభివృద్ధి పథకాలను త్వరలోనే ప్రపంచ బ్యాంకు పరిశీలిస్తుంది.

ఈ సమస్యను పరిశీలించేందుకు ప్రపంచ బ్యాంకు ఉన్నతస్థాయి నిపుణులను పంపనున్నది. వారు వచ్చే నెలలో భారత్‌కు వస్తారు.

రైల్వేలు స్వయం సమృద్ధతను సాధించినప్పటికి ఈ కొత్త సహాయం పొందాయి. కలకత్తా పట్టణాల్లో భూగర్భ రైల్వేల నిర్మాణానికి భారత్ ప్రభుత్వం కోరవచ్చు.

లోగడ రేవుల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు చాలా సహాయం చేసింది. ముందు జరుగనున్న చర్చల్లో పొందాయి, కలకత్తా రేవుల విస్తరణపై చర్చలు జరుగుతాయి.

ఎర్రక్రమలకు ముడి వస్తువులు గోరవేయటంలోను, అవి తయారు చేసిన వస్తువులను వినిమయదారులకు అందజేయడంలోనూ, జాతీయ రహదారులను అభివృద్ధి పరచవలసిన అవసరాన్ని లోగడ ప్రపంచ బ్యాంకు నొక్కి చెప్పింది. అయితే విదుల కొరత వల్ల నార్థన్ ప్రణాళికలో వీని అభివృద్ధి విషయం పేర్కొనబడలేదు. ప్రస్తుతమున్న 1500మైళ్ళజాతీయరహదారినమర్థత పెంచేందుకు నిర్ణయం తీసుకోబడింది

ఇంతవరకు అందజేసిన సహాయాన్ని వినియోగించిన తీరును వచ్చే సంవత్సరం నుండి వాని చెల్లింపుల సమన్వయాన్ని ఎదుర్కొనబోయే యిబ్బందులపై ఈ బృందం చర్చిస్తుంది.

1966-67 లో రు. 238.5 కోట్లు. 1967-68 లో రు. 354.75 కోట్లు భారత్ పొందింది. వచ్చే సంవత్సరం రు. 375 కోట్లు చెల్లింపవలసివుంది. సాధ్యమైనా ఈ అప్పును రు. 75 కోటు చెల్లించాలనీ భారత సహాయక క్లబ్బు పునర్నిర్ణయించింది.

రేణుకుంటలో ప్రజాసేవాదళ శిక్షణా శిబిరం

ఫిబ్రవరి 10 నుంచి

హైదరాబాద్, జనవరి 28

నల్లగొండ జిల్లా భువనగిరి తాలూకా కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యాన 15 రోజులపాటు నడిచే ప్రజా సేవాదళ శిక్షణ శిబిరం ఫిబ్రవరి 10 వ తేదీ నుంచి రేణుకుంట గ్రామంలో ప్రారంభ మవుతుంది.

ఈ శిబిరానికి శ్రీ ఆవుల రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీ వీరారెడ్డి ఉపోద్ఘాతంగా వ్యవహరిస్తారు

జాలూకా అంతటి నుంచి 50 మంది ఈ శిక్షణకు హాజరవుతారని భావిస్తున్నారు.

కల్వకుర్తి ఉప ఎన్నికలో కాంగ్రెసును ఓడించండి

రాష్ట్ర ఎస్. ఎస్. పి. నాయకుని విజ్ఞప్తి

వేటపాలెం, జనవరి 27

ప్రాంతీయ విభేదాలను తమ పెత్తనాలు నిలుపుకొనేందుకు అవకాశవాదులు వినియోగించుకొన జూస్తున్న కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలను కల్వకుర్తి ఉపఎన్నికలో ఓడించాలని రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ పార్లమెంటరీబోర్డు అధ్యక్షులు శ్రీ వల్లపోడు సాంబయ్య శ్రీంది ప్రకటన చేశారు.

కల్వకుర్తి నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో చిన్న కులాలవారిపై అకృత్యాలు సాగించిన వర్గం కాంగ్రెస్‌లోని ముఖ్యమంత్రి వర్గం.

ఇవేగాక రాష్ట్రంలో యీనాడు సాగుతున్న ప్రాంతీయ విద్వేషాలను బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం పెంచి పోషించినవన టానికి సందేహంలేదు.

ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడం కష్టమన్న వివయానికి స్వస్తి చెప్పి ప్రాంతీయ విద్వేషాలకు వ్యతిరేకంగాను, రాష్ట్రానికి నష్టదాయకమైన బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గానికి వ్యతిరేకంగాను కమ్యూనిస్టు వ్రజాసీకం నిలబడి కమ్యూనిస్టు, రిపబ్లికన్లు బలపరచిన సంయుక్త సోషలిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ వి. సత్యనారాయణ రెడ్డిని గెల్పించాలంటూ శ్రీ వల్లపోడు సాంబయ్య విజ్ఞప్తి చేశారు.

మద్రాసు ప్రభుత్వంపై అభినందన తీర్మానం

మద్రాసు, జనవరి 28

తమిళనాడు డి. యం. కె. మంత్రివర్గంపై కాంగ్రెసుసభ్యుడు ప్రతిపాదించిన అభినందన తీర్మానం ఫిబ్రవరి 3 వ తేదీన చర్చకు వస్తుంది.

తూర్పు తంజావూరు జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆ తీర్మానంలో ఆరోపించారు.

7 వేల తులాల బంగారం పట్టివేత

మద్రాసు, జనవరి 29

రు 14 లక్షలు విలువచేసే 7 వేల తులాల బంగారాన్ని సేలం జిల్లాలోని హోసూరువద్ద ఒక కారునుండి కేంద్ర ఎక్సైజ్ డిపార్టుమెంటువారునిన్న పట్టుకున్నారు. ఆ బంగారంపై విదేశీ గుర్తులున్నవి.

కారు పెట్రోలు టాంకును క్రింది వాగులోకి రహస్య ప్రదేశంలో ఈ బంగారం వుంచబడిందని అధికారులు తెలిపారు

కారునుకూడా పట్టుకున్నారు. ఇరువురిని అరెస్టు చేశారు.

అలీఘర్ ముస్లిం యూనివర్శిటీ ప్రత్యేకత

శ్రీ గజేంద్రగాడ్కర్ ప్రశంస

అలీఘర్, జనవరి 28

ఉత్తర ప్రదేశ్‌లోని అన్ని విశ్వవిద్యాలయాలు వివిధ కారణాలవల్ల మూతపడివున్న పరిస్థితులోకూడా ఏవిధమైన అటంకంలేకుండా తమ సంస్థను నడుపుచుంటున్న అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, అధ్యాపకులను బొంబాయి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ వి. వి. గజేంద్రగాడ్కర్ నేడు అభినందించారు.

"ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయ విశ్వవిద్యాలయాల పాత్ర" అనే అంశంపై ఆయన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ప్రసంగించారు.

విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తిపై మనం ఎప్పుడూ మాట్లాడుతూనే వుంటాం. ప్రజాస్వామ్య దేశాలలో ఈ ప్రధానసూత్రాన్ని అంగీకరించడం జరిగింది. అయితే, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కల్లోలాలు చెలరేగినవుడు విద్యార్థులు చట్టాలనుల్లంఘించడంవల్ల సంస్థల స్వతంత్ర ప్రతిపత్తి అర్థరహితమౌతుందని ఆయన చెప్పారు.

సమకాల సాంఘిక నిర్మాణంలో ప్రాతిపదికగా చేసుకున్న మూల సూత్రాలలో లౌకిక సిద్ధాంతానికి ప్రధాన స్థాన మివ్వాలని ఆయన అన్నారు.

సాంఘిక,ఆర్థిక సమస్యలపై పార్టీలోనూ, నిర్ణయాలలోనూ మత విషయంగా రాజ్యాంగంలో ఏ విధమైన ఆంక్షారంలేదనీ, వీనిని శాస్త్రీయ పద్ధతులపై పరిశీలించాలని శ్రీ గాడ్గిల్ అన్నారు.

ముస్లిం, హిందూ సిక్కు, పారసీకులు, క్రిస్టియన్లు, యూదులు ఎవరైనప్పటికీ అవి సాంప్రదాయ పరమైనవని ప్రతీవారు గుర్తించాలి. ఇవి ముందు చూపుకు బదులు గతంలోకి మన దృష్టిని మరల్చుతాయి. ఈ సాంప్రదాయపరమైన మన నమూనాని నవీన నమూనంగా మార్చేందుకు భారతీయ ప్రజాస్వామ్యం ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

సాంప్రదాయపరమైన మన నమూనానికి శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలని పురికొల్పడం సామాన్యమైన పనికాదు. భారతీయ ప్రజాస్వామ్యం అందుకు ప్రయత్నిస్తున్నది. దీనిని త్వరితం చేసేందుకు విశ్వవిద్యాలయ విద్యలు తోడ్పడాలని శ్రీ గజేంద్ర గాడ్గిల్ చెప్పారు.

భారతీయ లౌకిక ప్రజాస్వామ్యంలో అన్ని మతాలకు సమాన గౌరవం వుంది. ఏ ఒక్క మతానికికూడా గుత్తాధికారం లేదు అని ఆయన చెప్పారు.

ఆంధ్ర పట్టణాల్లో విద్యార్థి సమ్మెలు

విశాఖపట్నం, జనవరి 28

విశాఖలో సమ్మె

విశాఖపట్టణంలోఆంధ్రవిశ్వవిద్యాలయానికి చెందిన ఆర్ట్సు, సైన్సు, ఇంజనీరింగు కళాశాలల విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు. మిసెస్ ఎ. వి. ఎన్. కళాశాల విద్యార్థులు నిన్నటినుంచి సమ్మె సాగిస్తున్నారు.

ఒంగోలులో

తెలంగాణా ఆందోళనకు ప్రతిఘటనగా ఒంగోలు కళాశాల విద్యార్థులు నేడు కూడ సమ్మె సాగిస్తున్నారు. హైస్కూలు విద్యార్థులుకూడ నేడు సమ్మెలో జేరారు

తెలంగాణాలో ఆంధ్ర ఉద్యోగులను బదిలీచేయరాదని విద్యార్థి ప్రదర్శకులనినాదాలిచ్చారు.

నేడు కళాశాలను మూసివేశారు.

రాజమండ్రిలో సమ్మె కొనసాగింపు

రాజమండ్రిలో అర్ట్సు కళాశాల విద్యార్థులు, హైస్కూలు విద్యార్థుల ప్రతినిధులు నేడు సమావేశమై సమ్మెను నిరవధికంగా కొనసాగించాలని నిర్ణయించారు.

శ్రీ ప్రభాకరచౌదరి ప్రభృతుల విజ్ఞప్తి

విన్నసాగించిన సమ్మె ద్వారా తమ అసమ్మతిని తెలిపి ఉన్నాం గాబట్టి ఇంకా సమ్మె కొనసాగించవలదని శాసనసభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, క్రొవ్విడి లింగరాజు కళాశాలప్రిన్సిపాలు శ్రీవి యస్.యస్. మూర్తి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

నిషేధాజ్ఞలు

రాజమండ్రిలో గత రాత్రి నుంచి పట్టణ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు సెక్షన్ 30 క్రింద నిషేధాజ్ఞలు విధించారు.

రేపల్లెలో

రేపల్లెలో విద్యార్థులు ప్రత్యేక తెలంగాణా వినాదానికి వ్యతిరేకంగా ప్రదర్శన జరిపారు.

మున్సిపల్ హైస్కూలు, బాలికల ఉన్నత పాఠశాల తదితర హైస్కూళ్ళ విద్యార్థులు సమ్మెజరిపి ప్రదర్శనలో పాల్గొన్నారు.

రేపల్లె తెలారి రైళ్ళ రాకపోకలను విద్యార్థులు నిలుపుదల చేశారు.

ఆర్. టి. సి. బస్సులు నడవటం లేదు.

గుడివాడలో శ్రీ చెన్నారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

గుడివాడలో సమ్మె చేసిన విద్యార్థులు నేడు మాజీ కేంద్ర ఉక్కు శాఖ మంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు పూరీ-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను కొంతసేపు నిలుపుదల చేశారు.

మంగళగిరిలో

స్థానిక హైస్కూలు విద్యార్థులు దాదాపు 1500 మంది నేడు తెలంగాణా వ్యతిరేక ప్రదర్శనలు చేశారు. హైకోర్టును గుంటూరుకు తరలించాలని తదితర నినాదాలు వారు చేశారు.

తెనాలిలో

తెనాలిలో నేటికి మూడు రోజులుగా బి. టి. బి మహిళా కళాశాలతోసహా అన్ని విద్యాలయాలవిద్యార్థులు సమ్మెసాగిస్తున్నారు.

ఫిబ్రవరి 3 వ తేదీవరకు కళాశాలను మూసివేస్తూ కళాశాల మేనేజిమెంటు ప్రకటించింది.

సమ్మె ఆందోళన కొనసాగుతుందని విద్యార్థి కార్యావరణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ప్రకటించారు.

పట్టణ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు ఫిబ్రవరి 10 వ తేదీవరకు పట్టణంలో నిషేధాజ్ఞలు విధించారు.

మచిలీపట్నంలో పాలటాంకర్ల నిలిపివేత

ఇక్కడినుండి హైదరాబాదుకు పాలు తీసుకువెళుతున్న టాంకర్లను నందిగామ సమీపాన ఒక గ్రామంవద్ద గత రాత్రి నిలుపుదలచేసి, కొంత భాగం పాలను తీసివేసుకున్నారని నేటి మధ్యాహ్నం యిక్కడకు అందిన సమాచారం తెలియజేసింది.

హైదరాబాద్‌నుంచి వస్తున్న మరొక పాల టాంకరుకు ఆందోళనకారులు నష్టం కలిగించారు.

విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారి మార్గంలో ఉభయ ప్రాంతాలను కలుపుతున్న మార్గంవద్ద పోలీసు బలగాలను ఏర్పాటుచేసి నాకాలాల రాకపోకలు స్వేచ్ఛగా సాగేందుకు వీలుగా నేటి సాయంత్రంనుంచి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

పశ్చిమాసియా సంక్షోభ పరిష్కారానికి విస్తృత కార్యాచరణ : అరబ్ సంఘీభావ మహాసభ సూచన

కైరో, జనవరి 29

మధ్యాసియా సంక్షోభ పరిష్కారానికి విస్తృత రాజకీయ కార్యాచరణ జరపవలసినదిగా అంతర్జాతీయ అరబ్బు ప్రజల ద్వితీయ సంఘీభావ మహాసభ నేడు విడుదలచేసిన ముసాయిదా ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

మూడురోజులపాటు జరుగనున్న మహాసభ సర్వసభ్య సమావేశంలో పైముసాయిదా లాంఛన ప్రాయంగా ఆమోదం పొందవలసివుంది. తమ మాతృభూమిరోసం దేశభక్తులు పోరాడేందుకుగల హక్కును చరిత్ర ధృవీకరించిందని ఆ ముసాయిదాలో పేర్కొన్నారు

ఇజ్రాయిల్ ఇటీవల ఆక్రమించిన అరబ్బు భూభాగంలోను, పాలస్తీనాలోను అరబ్బులకు గల హక్కులను నిరాకరించినట్లయితే, యీ అంతర్జాతీయ సంస్థ ఏ కార్యక్రమానికైనా సిద్ధ మౌతుందనికూడా ఆ ప్రకటనలో తెలియజేశారు.

పై మహాసభకు 74 దేశాల ప్రతినిధులు, 15 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారు.

బీహార్ గవర్నర్ గృహంలో చోరీ

పాట్నా, జనవరి 28

రిపబ్లిక్ దినోత్సవంరోజు రాజభవన్‌లో దొంగలుపడి బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో డ్రెస్సింగ్ రూంలో రెండు బీరెలు అపహరింపబడినవి. ఆ రెండుబీరెల ఖరీదు రు. 300.

పోలీసులు కేసును దర్యాప్తు జరుపుతున్నారు.

శ్రీ ప్రభునాథ్‌సింగ్ అస్తమయం

పాటా, జనవరి 29

బీహార్‌శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్, బీహార్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీప్రభునాథ్ సింగ్ (69) గత రాత్రి యిక్కడి ఛాప్రా సర్దార్ ఆసుపత్రిలో మరణించారు.

ఈయన మధ్యంతర ఎన్నికల్లో క

రేడియో
శుక్రవారం జనవరి 31
శక 1890 ★ మాఘ 11

లారీ డ్రైవర్లు పడుతున్న ఇక్కట్లు

పోలీసు, రవాణా శాఖాధికారుల వైఖరిపై శ్రీజోస్యభట్ల సత్యనారాయణవిమర్శ

విజయవాడ, జనవరి 28

పోలీసు శాఖ, మోటారు బండ్ల ఇనస్పెక్టర్లు, ఆర్. డి. వో చేతుల్లో లారీ డ్రైవర్లు క్రూరమైన నిర్బంధకాండకు గురి చేయబడుతున్నారనీ, లారీ డ్రైవర్లపై పెట్టబడే కేసులు త్వరిత గతిన తేల్చి, వారి లైసెన్సులు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలనీ, ప్రదేశ్ మోటారు ట్రాన్సు పోర్టు వర్కర్సు ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరినారు.

ఒక డ్రైవరు, ఏ బండికయినా లైసెన్సు యివ్వబడితే ఆ బండికి లైసెన్సు యివ్వడమనేది అన్ని రాష్ట్రాల్లోనూ వుంటే మన రాష్ట్రంలో మాత్రం, బయటి బండి మీద పరీక్షింపబడినవాణికి కూడా తేలిక బండి లైసెన్సే యిస్తారు.

ఈ లైసెన్సులను ప్రతి మూడు సంవత్సరాల కొకసారి పునరుద్ధరించుకోవాలి. ఆ రకంగా పునరుద్ధరించుకోవడానికి, డబ్బు. లైసెన్సు ఆర్. టి. వో. ఆఫీసులో యిస్తే, అప్పటికప్పుడు రిన్యూవల్ చేసి యివ్వడం-పరిగదా. నెలం తరబడి వారి ఆఫీసుల చుట్టు త్రిప్పించుకుని ముడుపు చెల్లిస్తేనే లైసెన్సు రిన్యూ ల్ అయి చేతికి వస్తుంది.

ఇక ప్రతి చిన్న నేరానికి, లంచం యివ్వని నేరానికి కూడా మోటారుబండ్ల కాంట్రాక్టర్లు ఉద్యోగుల, పోలీసుశాఖ ఉద్యోగులు కూడా కార్మికులవద్ద, బండ్లనాపి కార్మికుని లైసెన్సు లాక్కుంటారు. మోటారు కార్మికుని జీవితం యీ ఆఫీసర్ల దృష్టిలో బహుమలినమైంది. ఈ విధంగా లైసెన్సు లాక్కుని కనీసం రసీదైనా యివ్వకుండా, తమ ఆఫీసుకోలేక, కోర్టుకో హాజరు కమ్మని చెప్పిన ఆఫీసరూ, వున్నారు.

ఈ దుస్థితికి కారణం యిది. బండి పర్మిట్టు శ్రీకాకుళంలో వుంటుంది. డ్రైవరు లైసెన్సు గుంటూరులో యివ్వబడివుంటుంది. నేరం ఎట్టుబడ్డది కర్నూలుజిల్లాలో అవుతుంది. కర్నూలుజిల్లా మోటారుబండ్ల ఇనస్పెక్టరు యీ కేసును రిజిష్టరు చేసి, బండిపర్మిట్టు పుట్టిన శ్రీకాకుళానికి యీ కేసు పంపుతాడు. డ్రైవరు లైసెన్సును లాక్కొని గుంటూరుకు పంపుతాడు. వాయిదానాటికి యీ డ్రైవరు శిక్షపొందడానికి శ్రీకాకుళం వెళ్ళాలి. నిమ్మట ఆ శిక్ష తన లైసెన్సుపై రికార్డుకావాలి. ఆ శిక్షను శ్రీకాకుళంవారు గుంటూరుకు తెలియపరుస్తారు.

ఈ డ్రైవరు గుంటూరు ఆర్. టి. వో. ఆఫీసుకువెళ్ళి అడిగితే, అసలు లైసెన్సు శిక్ష వద్దకు వెళ్లవలసంటారు. తిరిగి కర్నూలు వెళ్ళిఅడుగుతాడు. వారు మేం అరోజేపంపామంటారు. తిరిగి గుంటూరు వాళ్ళనడిగితే ఏదో వచ్చినట్టుంది. శ్రీకాకుళం పంపామంటారు. శ్రీకాకుళం వెడతాడు. అక్కడ అడిగితే మాకెందుకు వస్తుంది. శిక్షను గుంటూరుకు వ్రాశాం. వాళ్ళనే లైసెన్సు వ్రాసి పంపి లైసెన్సు యివ్వాలి, అంటారు.

ఈ విధంగా నిరుద్యోగి అయిన వర్కరు ఆంధ్ర రాష్ట్ర మంతటా పర్యటన చేస్తూ నెలలు, సంవత్సరాలు గడిపి హైదరాబాద్ స్టేట్ ట్రాన్స్పోర్ట్ అథారిటికి విజ్ఞప్తులు పంపి విసుగెత్తి నా ఖర్మ యింతే అనుకుని అవస్థలు ఎదుర్కొన్నవారు చాలా మంది వున్నారు.

ఇది రాష్ట్ర మందలి తతంగం. ఇక 2, 3, 5 రాష్ట్రాలలో తిరిగే లారీ డ్రైవర్లు. ఆ వర్కర్ల అవస్థలు చెప్పనలవి కాదు. ముఖ్యంగా ఆంధ్ర. ఒరిస్సాల మధ్య మరీ ఘోరంగావుంది.

ఈ డ్రైవర్ల లైసెన్సుల విషయంలో ఏ బండ్లపై పరీక్ష జరిగితే ఆ బండ్లకే లైసెన్సు యివ్వాలి.

లైసెన్సు రిన్యూవల్ విషయంలో ఏ పరిస్థితులలోనూ 5 రోజులకు మించి లైసెన్సు ఆర్. టి. వో. ఆఫీసులో వుండరాదు. డ్రైవరువచ్చి దానిని తీసుకోలేకపోతే ఆతని అడ్రసుకు దానిని పోస్టులో పంపాలి.

సర్వసాధారణంగా డ్రైవరు లైసెన్సును ఏ అధికారి లాక్కొనకూడదు. ప్రతి కేసులోనూ విచారణచేసి శిక్షవేసే అధికారవద్దకే నేరారోపణ పత్రాలతో డ్రైవరు లైసెన్సును కూడా పంపాలి. శిక్షపెట్టిన వెంటనే, శిక్షించిన అధికారే, ఆ డ్రైవరు లైసెన్సులో దానిని వ్రాసి, అక్కడికక్కడే లైసెన్సును డ్రైవరు కిచ్చివేయాలి

ఇతర రాష్ట్రాలలో లాక్కున్న డ్రైవరు లైసెన్సులను, ఆ లైసెన్సు పుట్టిన ఆఫీసుకు దానిని 10 రోజులలో పంపాలనే నిబంధన వుంటారి.

సర్వసాధారణంగా డ్రైవరు లైసెన్సును ఏ అధికారి లాక్కొనకూడదు. ప్రతి కేసులోనూ విచారణచేసి శిక్షవేసే అధికారవద్దకే నేరారోపణ పత్రాలతో డ్రైవరు లైసెన్సు కూడా పంపాలి. శిక్షపెట్టిన వెంటనే, శిక్షించిన అధికారే, ఆ డ్రైవరు లైసెన్సులో దానిని వ్రాసి, అక్కడికక్కడే లైసెన్సును డ్రైవరు కిచ్చివేయాలి

ఇతర రాష్ట్రాలలో లాక్కున్న డ్రైవరు లైసెన్సులను, ఆ లైసెన్సు పుట్టిన ఆఫీసుకు దానిని 10 రోజులలో పంపాలనే నిబంధన వుంటారి.

ఈ ఉత్సవాల సందర్భంలో నృత్య ప్రదర్శన లిచ్చిన చిరంజీవి జె. శైలజ సుమన్

బందరు కళాశాల కళామందిర్‌లో ఉత్సవాలు ముగింపు

ఒందరు, జనవరి 28

బందరులోని కళాశాల కళామందిరంలో ఈ నెల 22 వ తేదీన ప్రారంభమైన ఆంధ్ర జాతీయ సంస్కృత్యుత్సవాలు గాంధీ శత జయంత్యుత్సవాలు ఈ నెల 25 వ తేదీతో ముగిశాయి

22 వ తేదీన కృష్ణా జిల్లా రెవెన్యూ కలెక్టరు శ్రీ బి. రామారావుచే ప్రారంభింపబడిన సంస్కృత్యుత్సవ సభకు శ్రీ ఎ. ఎస్. త్యాగరాజు (నోబుల్ కాలేజి ప్రిన్సిపాల్) అధ్యక్షత వహించారు

శ్రీతంగిరాల రాఘవరావు ఉపన్యాసానంతరం వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

23 వ తేదీన సభకుస్థానిక హిందూకాలేజి అధ్యక్షులైన శ్రీ పి. శ్రీరామ్ అధ్యక్షత వహించారు.

సుబాస్ చంద్రబోస్ జీవిత విశేషాలపై కెప్టెన్. కె. వి. ఆర్. చౌదరి, గాంధీ ఆధ్యాత్మిక తత్వంపై డాక్టర్ కుప్పా వెంకట రామశాస్త్రి మాట్లాడిన అనంతరం 'చరిగిన జీవితాలు' నాటకం ప్రదర్శింపబడింది.

చివరి రోజు మధ్యాహ్నం ఏర్పాటైన గోష్ఠిలో విశాలాంధ్ర సంపాదకులు శ్రీ వేముల ఎల్లి శ్రీకృష్ణ, జాగృతి సచిత్రికా సంపాదకుడు శ్రీ తూములూరి లక్ష్మీనారాయణరావు. డా. టి.వి.ఎస్. దలపతిరావు శ్రీ జొన్నల గడ్డ రామలింగయ్య పాల్గొన్నారు.

1968 69 లో ఈ కళాశాల ఉత్తమ నటుడుగా శ్రీ జె. ఎస్. శాస్త్రి ఉత్తమ సహాయ నటుడుగా శ్రీ కె. పార్థసారథి, ఉత్తమహాస్య నటునిగా శ్రీ ఎం. ఎస్. సీంహం, ఉత్తమ స్త్రీ పాత్ర ధరించిన పుచుపుడుగా శ్రీ డి. ఉమామహేశ్వరరావు ఎన్నుకొనబడ్డారు.

విద్యాశాఖ గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్ అవినీతి చర్యలు

గుంటూరుజిల్లాలో

బాపట్ల, జనవరి 28

గుంటూరు జిల్లా కొన్ని తాలూకాలోని హైస్కూళ్ళను తనిఖీచేసే అధికారిగా (గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్) ప్రస్తుతం పనిచేస్తున్న శ్రీ బుచ్చిరాజు తన అవినీతికర వ్యాపారాన్ని యదేచ్ఛగా సాగిస్తున్నాడు

ఈ అధికారి ఏ స్కూలుకు తనిఖీ చేయబోయినను, అప్పుడ ప్రత్యేక దోరనానుభవం గల ఉపాధ్యాయులనైనా పిల్లల ఎదుటే తూలనాడి తూలనమానించడం జరుగుతున్నది.

ఉపాధ్యాయులు దిద్దిన ప్రశ్నోత్తరాల పత్రాలు తీసుకుపోయి ఉపాధ్యాయులను బెదిరించి లంచాలు పుచ్చుకోవడానికి ఆయన అలవాటుపడ్డాడు.

వారాబెదిరింపులకు లొంగని ఉపాధ్యాయులపై బోగస్ విధానంలో లోపమున్నట్లు చిత్రించి రిపోర్టులు పంపుతున్నాడు.

ఒకటి, రెండురోజులు మాత్రమే తనిఖీ చేయదగినపాఠశాలలో వారాల తరబడి మకాం పెట్టి ఉపాధ్యాయులను పీడిస్తూ అడ్డమైన అలవాట్లలకు లోనవుతున్నాడు.

ప్రతినెలా వాడుచేయు ప్రయాణఖర్చులు కరువుభత్యాల బిల్లులు గమనించినచో వారి వ్యాపారం బట్టబయలు కాగలదు.

అనేకసార్లు వీరిపై పై అధికారులకు రిపోర్టులున్నా వీరి అధికార్ల నిర్లక్ష్యంకారణంగా ఈయనఆటలు యదేచ్ఛగా సాగుతున్నాయి.

ఇటీవల బాపట్ల మునిసిపల్ హయ్యర్ సెకండరీ స్కూలు ఉపాధ్యాయుల సమావేశంలో ఈ అధికారి వారందరినీ సామూహిక దొంగలనీ, అవినీతిపరులనీ, అవమానించి దాదాపు నెల రోజులు తనిఖీ జరిపి బెదరించారు.

ఈ విషయమై ఈ అధికారిపై ఉపాధ్యాయులు గతనెల 20 వ తేదీన జిల్లా విద్యాధికారికి ఒక విజ్ఞప్తి పంపారు. ఉపాధ్యాయులు జిల్లా విద్యాధికారికి పంపుకొన్న విజ్ఞప్తిని బలపరుస్తూ బాపట్ల మున్సిపల్ కౌన్సిల్ ఈనెల 20 వ తేదీన ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

తమ స్కూలు తనిఖీకి శ్రీ బుచ్చిరాజు పనికి రాడనీ, మరొక అధికారిని పంపాలని ఆ తీర్మానంలో జిల్లావిద్యాధికారిని కోరారు.

(వి వి.)

కొండపిలో విద్యార్థి మహాసభ

కొండపి, జనవరి 28

నెల్లూరుజిల్లా. కందుకూరు తాలూకా కొండపిజిల్లా పరిషత్. కాలేజి విద్యార్థుల మహాసభ యీ నెల 24 వ తేదీన జరిగింది.

ఈ సభకు శ్రీ వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

విద్యార్థి ఫెడరేషన్ సభ్యులుగా చేరుటకు ఈ సభకు హాజరైన 40 మంది బాలబాలికలు అంగీకరించారు.

భట్టిప్రోలు దేవస్థానం ధనం దుర్వినియోగం

భట్టిప్రోలు, జనవరి 29

రేపల్లె తాలూకా భట్టిప్రోలులోవున్న ప్రసిద్ధాంధ్ర మల్లేశ్వర దేవస్థానం మేనేజింగ్ ట్రస్టీగా గత 2 సంవత్సరాలుగా వ్యవహరిస్తున్న శ్రీ తిరుపీడుల అబ్బయ్య తప్పుడు లెక్కలు వ్రాస్తూ ధనం దుర్వినియోగపర్చినట్లు తెలుస్తున్నది

దానికి సంబంధించిన అవకతవకలను గురించి తగిన చర్య తీసుకొనవలసిందిగా డిపార్టుమెంటు వారికి పాలకవర్గంవారు ఎన్నో విన్నపాలు చేసినా పట్టించుకోలేదు.

భట్టిప్రోలు పట్టణ కమ్యూనిస్టు శాఖ సమావేశం

రేపల్లె తాలూకా భట్టిప్రోలు పట్టణ కమ్యూనిస్టు శాఖ సమావేశం ఈ నెల 22 వ తేదీన జరిగింది.

జిల్లా సమితి నిర్ణయాలను శ్రీ రియాజుద్దీన్ వివరించారు.

పార్టీ నిధి రు. 500 వసూలు చేయుటకు పార్టీ సభ్యత్వం ఈ నెలాఖరులో పూర్తి చేయుటకు దేవస్థాన సమితి సమావేశం భట్టిప్రోలులో జరుపుటకు నిర్ణయాలు తీసుకున్నారు.

వినుకొండ డిపోలో బస్సుల పెంపుకై విజ్ఞప్తి

వినుకొండ, జనవరి 29

గుంటూరు జిల్లా వినుకొండ ఆర్.టి.సి డిపోలో వున్న 15 బస్సులలో ప్రస్తుతం 8 బస్సులు మాత్రమే నడుస్తున్నాయి, మిగిలిన బస్సులు చెడిపోయి రిపేరులో వున్నాయి.

అందువల్ల సాగర్‌వెళ్ళే బస్సులను నాల్గింటిని తగ్గించి వేసినందున ఈ రూట్‌లోని ప్రజలు యిబ్బంది పడ్డున్నారు.

కనుక ఈ రూట్‌పై యిది వరకున్న బస్సులకంటే ఎక్కువబస్సులు వేసి ప్రయాణీకులకు సౌకర్యం కల్గించాలని పై అధికారులను యీ ప్రాంతీయ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వినుకొండ-కారెంపూడి రోడ్డు అధ్వాన్నస్థితి

వినుకొండనుండి కారంపూడివెళ్ళే రోడ్డు రాళ్ళు బయటపడి, గుంటలతో మరీ అధ్వాన్నంగా తయారైవుంది.

ఈరోడ్డు యిలావున్న కారణంగానే ఆర్. టి. సి. బస్సులు చెడిపోవడం జరుగుతుంది.

అందువల్ల ఈరోడ్డును తారు రోడ్డుగా మార్చాలిందిగా స్థానికప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

రు. 40 వేలు స్వాహా చేసిన హెడ్మాస్టరు

భువనగిరి స్కూలులో జిల్లా విద్యాశాఖాధికారి విచారణలో బయటపడిన వివరాలు

భువనగిరి, జనవరి 27

భువనగిరి హయ్యర్ సెకండరీ స్కూలు హెడ్మాస్టరు రు. 18 వేలు కాజేసినట్లు వెలువడిన వివరాలు పాఠకులకు విదితమే. కానీ, జిల్లావిద్యాధికారి విచారణలో ఈ హెడ్మాస్టరు రు. 40 వేల దాకా కాజేసినట్లు రుజువైన వివరాలు తెలియజేస్తూ, పట్టణ ప్రముఖులు క్రింది ప్రకటన చేశారు.

స్కూలులో స్కాలర్‌షిప్‌ల అపహరణ, వర్కర్, లేబరేటరీ, ఆటవస్తువులు, ఎన్. సీ. సీ, స్కౌట్ తదితర భర్తులకై కేటాయింపబడిన వివిధ మొత్తాల దుర్వినియోగంపై గత డిసెంబరు 24 న ఒక పిటిషన్ ద్వారా పై అధికారులకు తెలుపబడింది.

హెడ్‌మాస్టర్ తదితర ఉపాధ్యాయులపై గావింపబడిన ఆరోపణలపై నర్గొండ జిల్లా విద్యాశాఖాధికారి ఈ నెల మొదటివారంలో ప్రాథమిక విచారణ జరిపారు.

కానీ, హెడ్మాస్టరు,తదితరఉపాధ్యాయులు తాము చేసిన దుర్వినియోగం, అపహరణ లాంటి సిగ్గుమాలిన పనులను గుప్తంగా వుంచిన వ్యవహారం జిల్లా విద్యాధికారి విచారణలో బయటపడ్డాయి.

స్కాలర్‌షిప్పు మొత్తాలను పంచిపెట్టటానికి సంబంధించి అనేక అక్రమవర్తనలు బయటపడ్డాయి. ఎక్కువ సంఖ్యలో పోర్జరీ చేయబడింది. ఫిర్యాదు అనంతరం కూడా రికార్డులలో కొన్ని తప్పులు ఎంట్రీలు చేర్పడం జరిగింది.

స్కౌట్ వినియోగార్థం కేటాయింపబడిన (పెంట్ కొరకు) డబ్బును హెడ్మాస్టరుస్వాహా చేసినట్లు తేలింది.

సైన్సుకు సంబంధించిన వస్తువులు వినియోగపడనివిగా, పనికిరానివిగా, తక్కువ విలువగలిగినవిగానూ రుజువయ్యాయి.

హైదరాబాద్‌లోని అటవీ పరిశోధనలు నమోదుచేసే కంపెనీ ప్రతినిధి ఒకరు. విచారణ జరిగిన మరుసటిరోజు (జనవరి 6) ఇన్‌చార్జులు తదితర దరఖాస్తులమీద హెడ్ మాస్టరు, ఇతరశాఖల ఇన్‌చార్జిలవద్ద సంతకాలు పెట్టించినట్లు తెలిసింది ఈ వాస్తవాన్ని రుజువు చేసేందుకు ఆధారలున్నాయి.

ఎన్. సీ. సీ. స్కౌట్ విద్యార్థులు(రక్షులు కవిపించకపోగా,వారికి పలహారాల ఏర్పాట్లకై కేటాయింపబడిన డబ్బును స్వాహా చేసి, తమ అపహరణను కప్పి పుచ్చుకునేందుకై వాటికి సంబంధించిన పైళ్ళను నాశనం చేసినట్లు విచారణలో బయటపడింది.

ట్యూషన్ ఫీజు తదితరలకు సంబంధించిన డబ్బు జమచేయడం. డిపాజిట్ చేయడం. క్యాష్ పుస్తకంలోఎంట్రీలు వేయటంలో అలసత్వం చేశారు. ఈ విషయమై రు. 800 లోటు తేలినట్లు తర్వాత తెలిసింది

వర్కింగు విషయమై ఎలాంటి పెండర్లు కోరబడలేదు. కానీ హెడ్మాస్టరు తన అనుయాయులైన వడ్రంగులను హైదరాబాద్ నుండి తీసుకొచ్చి రు. 5000 ఖర్చుపెట్టారు.

ఈ వాస్తవాల నుండి హెడ్‌మాస్టర్‌కు తోడ్పడేందుకు వాస్తవ విషయాన్నంతటినీ తుడిచివేసేందుకు కొన్ని బయటి శక్తులు కూడా ప్రయత్నించినట్లు తెలిసింది.

హెడ్మాస్టరుచేసిన పనికార్యాలు తెలిసి కూడా బదిలీలాంటి తేలికదర్య తీసుకొన్నట్లయితే అయన భావించని దానికంటే కూడా అది తక్కువ శిక్షయే అవుతుంది.

పై వివరాలన్నీ పట్టణ ప్రముఖులైన భువనగిరి కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎం. ప్రకాశరావు ఎట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. వెంకట నరసయ్య పట్టణ విద్యా కమిటి కార్యదర్శి శ్రీ పి ఎస్ అయ్యర్, పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ సి. హెచ్ రామగోపాలరావు. జిల్లా జనసంఘ అధ్యక్షులు శ్రీ జి. సత్యనారాయణ. మాజీ శాసన సభ్యులు శ్రీ పెండెం వాసుదేవ్, జి అదినారాయణ (జనసంఘ)లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగాలకై స్త్రీల ప్రదర్శనలు

సమయం ఆసన్నంకాగలదని కేంద్రమంత్రి

బొంబాయి, జనవరి 28

తమకు ఉద్యోగం కావాలని స్త్రీలు కూడా ప్రదర్శనలు జరిపే రోజు కూడా రావచ్చునని కేంద్ర రవాణాశాఖమంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావ్ నేడు ఇక్కడ "స్త్రీ - ఆధునికయుగంలో పాంథుక ఎదిరగ్రహణ" అనే అంశంపై ఏర్పాటు చేయబడిన గోష్ఠిలో వెల్లడించారు.

విద్యావంతులైన మధ్యతరగతి కుటుంబీకుల స్త్రీలకుగం ఉద్యోగావకాశాలను అధ్యయం చేయవలసిందిగా ఆయన సూచించారు.

ప్రస్తుతం కాలేజీలలో వున్న 14 లక్షల విద్యార్థులలో నాలుగవవంతు విద్యార్థినులేనని ఆయన స్త్రీలకు గల ఉద్యోగావకాశాల మూలంగా ఎత్తిన రాష్ట్రాలలో మారిగానే విప్లవాలివస్తాయని విరివిగా జరుగుతున్నదని ఆయన అన్నారు

సాంఘిక, ఆర్థిక విప్లవం స్త్రీలతోడ్పాటు లేనిదే విజయవంతం కాకపోవని నిశ్చయ జన్మనికి దెబ్బనిన డాక్టర్ (శ్రీమతి) పుల్ ర్ ప్రసంగించారు.

చిత్తూరు జిల్లా వార్తలు

తిరుపతిలో ముక్కిన బియ్యం

తిరుపతి, జనవరి 29

ఈనెల 1 వ తేదీ నుంచి తిరుపతి రేషన్ షాపులలో నల్లటి ముక్కిపోయిన దుర్గంధ పూరితమైన ఉప్పుడు బియ్యం కిలో 06 పైసలకు అమ్ముతున్నారు కిలో రు. 1.20 చొప్పున అదే రేషన్‌షాపులలో పచ్చిబియ్యం కూడ అమ్ముతున్నారు. వాడకందార్లు తమకు వున్న కోటాలో నగం పచ్చిబియ్యం నగం ఉప్పుడు బియ్యం తీసుకోవాలని గట్టి నిబంధన పెట్టబడింది ఉడికిన అనంతరంకూడ దుర్గంధం ఉప్పుడు బియ్యపు అన్నములో పోలేదు. ఆ అన్నం తిన్న బాలమంది వీరేచనాలు, వాంతులు చేసుకున్నారు. ఇందు వలన వాడకందార్లు అత్యధిక సంఖ్యలో ఉప్పుడు బియ్యం తీసుకోవటం లేదు. ఆ కారణంగా వారికి పచ్చిబియ్యం కూడ లేకుండా పోయినవి

ఈ కారణముతో బియ్యం మార్కెట్టు నందు ధర పెరిగి పోయింది. మద్రాసు శేరు రు. 1.75 అమ్మున్న ఉప్పుడు బియ్యం రు. 2 లకు; శేరు రు. 2 లు అమ్ముతున్న నెల్లూరు పచ్చిబియ్యం రు. 2.30 లకు పెరిగినయి

ప్రభుత్వ అనక తనక విధానాన్ని తిట్టుకుంటూ ప్రజలు అధిక ధరలు పెట్టి బజారులో బియ్యాలను కొనుక్కుంటున్నారు.

తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి బదిలీ వాయిదా అంతర్యం

దేవస్థానపు కార్యనిర్వహణాధికారి శ్రీ ఉమాపతి బదిలీని పురస్కరించుకొని తిరుపతి ఎత్తకా విలేకరులు నిన్నసాయంత్రం స్థానిక జనసంఘ కార్యాలయమున వారి గౌరవార్థం తేనీటిందు చేశారు. ఆ సమావేశమునకు శ్రీ అనంతశయనంఅయ్యంగార్ అధ్యక్షత వహించారు.

శ్రీ ఉమాపతిని తూర్పు గోదావరిజిల్లాకు బదిలీచేస్తూ ఆర్డర్లు జారీఅయిన అనంతరం యీనెల 27వ తేదీన నీవు తిరుపతి వదిలివెళ్ళి పోతారని తెలిసి స్థానిక రోటరీక్లబ్బు తదితర సంస్థలవారు వీరికి వీడ్కోలు సూచకముగా తేనీటి విందులు వగైరా సన్మానాలు చేశారు.

ఫిబ్రవరి 9న తనకుమారుని పెండ్లి విషయమై ఏర్పాట్లు జరిపేలు మంగాపురమున మాచుకొనుటకు శ్రీ నీలం సంజీవరెడ్డి తిరుపతికి 18 తేదీ వచ్చారు. అనంతరం ఎర్పుడ ఏమి జరిగినదో తెలియదుగాని శ్రీ ఉమాపతి బదిలీముగాక ఫిబ్రవరి నెలరకు వాయిదా పడినట్లు, ఈ వాయిదా శ్రీ సంజీవరెడ్డి కుమారుని పెండ్లి ఏర్పాట్లు మాచుటకుగానే జరిగినదని ఇప్పుడు చాలమంది అనుకుంటున్నారు

విశ్వవిద్యాలయంలో స్త్రీలకు హాస్టలు

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు స్త్రీల హాస్టలు నిర్మాణానికిగాను నిండి కేటు సమావేశమున రూ 2.60 000 ఖర్చు మంజూరుచేస్తూ తీర్మానించింది విశ్వవిద్యాలయ ఆవరణయందు ఇదే ప్రథమ స్త్రీల హాస్టలు కానున్నది.

స్థానిక లయన్సుక్లబ్ వారు శ్రీ పద్మావతి స్త్రీల కళాశాల ఆవరణయందు పుష్ప, ఫల ప్రదర్శనము ఏర్పాటుచేసి 22-1 69 వ తేదీ నుంచి ప్రేక్షకుల సౌకర్యార్థం ప్రతి వ్యక్తికి 25 పైసల టిక్కెట్టు పెట్టారు.

విశ్వనాథరెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షుడుగా ఎన్నిక

చిత్తూరుజిల్లా పరిషత్ అధ్యక్షులుగా శ్రీ టి యస్. విశ్వనాథరెడ్డి ఎన్నికైనారు శ్రీ టి. యస్. నాగిరెడ్డి మృతి కారణంగా ఈ ఎన్నిక జరిగినది.

అధ్యక్షుని ఎన్నిక కారణంగా జరపబడిన ఈ సమావేశంలో కరువు పరిస్థితుల దృష్ట్యా జిల్లాను కరవుప్రాంతంగా ప్రకటించాలని తీర్మాణం. లోన్లు కంటులవారిగా వసూలు గావించాలనీ, పూర్తిగా పంట పోయిన ప్రాంతాల్లో శిస్తు మాఫీ చేయాలని తీర్మానం చేయబడింది.

కర్నూలు జిల్లా లేఖ

కర్నూలుజిల్లాలో కరువు రాక్షసి విలయతాండవం

శుష్కప్రియాలు, శూన్యహస్తాలతో ప్రభుత్వ బుజ్జగింపు

[విశాలాంధ్ర విలేకరి]

గిద్దలూరు, జనవరి 29

కర్నూలుజిల్లాలోకరువురాక్షసి విలయతాండవం గావిస్తూవుంది. ప్రధానంగా మార్కాపురం, గిద్దలూరు తాలూకాల్లో పూర్తిగానూ, ఆళ్ళగడ్డతాలూకాలోని రుద్రవరం సమితి ఏరియాలోని పంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రకటనలు చేసినా ఆచరణలో అంతా శూన్యంగావుంది. వ్యవసాయ కార్మికులు వలసలు పోతున్నారు. ప్రభుత్వ వైఖరి శుష్కప్రియాలు శూన్యహస్తాలుగా వుంది.

కర్నూలు జిల్లాలో, మార్కాపురం గిద్దలూరు, తాలూకాలు పూర్తిగాను ఆళ్ళగడ్డ తాలూకాలోని రుద్రవరం సమితి ఏరియా, వరకూ నవంబరులో పడ్డ వర్షాలవల్ల కూడా పంటలు ఏ మాత్రం పండ లేదని మార్చి వరకు సహాయ కార్యక్రమాలు అమలు జరుపుతూ ఉంటామని జిల్లా కలెక్టరు హామీ నిచ్చారు. రెవిన్యూ మంత్రి పై తాలూకాలో శిస్తు రెమిషన్‌కు పుత్తడ్యులు జారీ చేసినట్లు తెలియ జేశారు.

గిద్దలూరు మార్కాపురం తాలూకాలను వరుసగా 4-5 సం॥ నుండి కరువు రాక్షసివెంటాడుతూవుంది. మార్కాపురం తాలూకాలో 2 సంవత్సరములు, గిద్దలూరు తాలూకాలో ఒక సంవత్సరం ప్రభుత్వం రెమిషన్ ఇచ్చింది. గిద్దలూరు తాలూకాలో 1375 వసలికి ప్రభుత్వం 58గ్రామాలకు రు 56 వేలు జరిగె. వేరుశనగ పంటలకు రెమిషన్ ఇచ్చింది. 1376 వసలికి ప్రసిద్ధిగాంచిన కంభం చెరువుక్రింద వరిపంట పండలేదు 1377 వసలికి 20 వేల ఎకరములలో వరిపంట లేదు. 1378 వసలికి రెండు కారులపై 20 వేల ఎకరములలో వరిపంట లేదు. ఏదో ఒక చెరువుక్రింద కొద్దిగా వరినాట్లు పడినప్పటికి అవ్వడం కూడా రాలేదు.

మెట్టపైర్లు దెబ్బతిన్నవి

ప్రతి సంవత్సరం మెట్టపైర్లు కొన్ని దెబ్బతినడం జరుగుతూనేవుంది. ఈ సంవత్సరం ఆహార ఎంటలలో ప్రధాన పంటలైన వరికోసాటుతున్నా, నజ్జ కొర్ర ఎంటలు రెండణాలపంటకూడా పండలేదు వ్యాపారపంటలో అతిముఖ్యమైన పేరుశెనగ, మిర్చి బస్సులు కూడా రాలేదు.

నవంబరులో పడిన కొద్దిపాటి వర్షానికి కొన్ని గ్రామాలలో వరిగనంట పండింది నాల్గవభాగమాత్రంపండి ది తాలూకాలో ముప్పాతికపంటలు దెబ్బతిన్నవి. ఉదాహరణ శెట్టిపల్ల గ్రామంలో ఒక రైతు 8 ఎకరముల రెండవరాయి జొన్నవేసిన బస్తా జొన్నలు కూడా వచ్చి సూచనలు లేవని నాకు చూపించాడు.

ఉలవ,దనియాలు, జొన్నపూర్తిగాదెబ్బతిన్నవి గిద్దలూరు ఏరియాలో వర్షనియాపాగాకు నాటిండడానికి లారీలలో నీళ్ళు తోడించినట్లు చేశారు. వర్షాభావంవల్ల పెట్టిన పెట్టుబడులు రావని అందోళన చెందుతున్నారు.

వ్యవసాయ కార్మికుల వలసలు

సంవత్సరం నుండి. పంటలు లేనందున పనులులేక వ్యవసాయ కార్మికులు. నవంబరులో నంద్యాల ఆళ్ళగడ్డ తాలూకాలను వదలి వెళ్ళారు వేద రైతులు అప్పులు పుట్టక నష్టములుంటున్నారు. త్వరలో వీరు కూడా మూటా, ముల్లెకట్టక తప్పదంటే లేదు. పైదారుణ పరిస్థితులవల్ల పనులులేక వస్తులుండటం తిండి గింజలు కరువు పట్టుపూటమేత కరువు. అప్పులు పుట్టకపోవడం పాత అప్పులు వారిచే వారలు. ఇవి తీవ్రమైన విషాదకరమైన ఈ రెండు తాలూకాలోని వాస్తవ పరిస్థితులు తాలూకా. జిల్లా అధికారుల దృష్టికి మహజర్లద్వారా. ఆకలి యాత్రలద్వారా రైతుసంఘం తెచ్చింది ప్రభుత్వ యంత్రాంగం కరవు కొద్దిగా కరువు పనులు కల్పించడం. గడ్డి కి అప్పులు నామమాత్రంగా ఇవ్వడం ప్రారంభించింది. జిల్లా కలెక్టర్ కాలువ వంక పెట్టారు పేద రైతులు అప్పులు పుట్టక నష్టములుంటున్నారు. త్వరలో వీరు కూడా మూటా, ముల్లెకట్టక తప్పదంటే లేదు. పైదారుణ పరిస్థితులవల్ల పనులులేక వస్తులుండటం తిండి గింజలు కరువు పట్టుపూటమేత కరువు. అప్పులు పుట్టకపోవడం పాత అప్పులు వారిచే వారలు. ఇవి తీవ్రమైన విషాదకరమైన ఈ రెండు తాలూకాలోని వాస్తవ పరిస్థితులు తాలూకా. జిల్లా అధికారుల దృష్టికి మహజర్లద్వారా. ఆకలి యాత్రలద్వారా రైతుసంఘం తెచ్చింది ప్రభుత్వ యంత్రాంగం కరవు కొద్దిగా కరువు పనులు కల్పించడం. గడ్డి కి అప్పులు నామమాత్రంగా ఇవ్వడం ప్రారంభించింది. జిల్లా కలెక్టర్ వాగ్దానమును గాలికి వదలి గడ్డి అప్పులు ఇవ్వవద్దని డిప్యూటి కలెక్టర్ చెప్పినట్లు తెలిసింది

దారుణ స్థితిలో శిస్తులు వసూలు

గ్రామాలలో శిస్తువసూళ్ళు ప్రారంభించారు. ఇదేమి అన్యాయమని రైతులు అడిగితే మాకు పైఅధికారులనుండి ఏలాంటి ఉత్తర్వులు రాలేదని డిసెంబరు. జనవరి నెలల జీతాలు శిస్తులు వసూలుచేసి తీసుకొనండని తాలూకాఅధికారులు చెప్పినట్లు గ్రామోద్యోగులు చెప్పుచున్నారు.

డిప్యూటి కలెక్టరుని రైతు నాయకులు కలుసుకొని వాస్తవ పరిస్థితులు వివరించగా, తిరిగి రిపెన్యూ అధికారులు పంటల అజమాయిషీ చేస్తారు, పండిన భూమికి శిస్తు వసూలు చేస్తారు, పండని భూమికి రెమిషన్ ఇస్తాము అంతేకాని, తాలూకా మొత్తంమీద రెమిషన్ ఇచ్చే సమస్య లేదని చెప్పారు.

ఇంతకుముందే జొన్న సజ్జ, కొర్ర, వేరుశనగ పంటలు రెండణాలు లేక మూడణాలు పండ కంటే మొక్క

ముఖాముఖి

ఏమైంది తెలుగు జాతికి ?

"ఏమానందం ఏమానందము

ఏమానందము ఈ నాడు
ఇంటా బైటా ఎటుచూచినను
ఎంతో సంబర మీనాడు"

ఏ మి టా సంబరము? అది 1956 నవంబరు 1 వ తేదీ ఆంధ్రదేశ్ అవతరణ జరిగిన శుభదినం రెండువందల సంవత్సరాల క్రితం పరాయి పాలనలో ఖిన్నాలిన్నమైన తెలుగుభూమి ఏకమైన వందుగదినం!

కృష్ణా-గోదావరి ప్రాంతాలలో ఆంధ్రులు, యనులు, నాగులు వగైరా, తెలుగు స్థిరనివాసం ఏర్పరచుకొని శాతవాహన కాలంలో ఒక జాతిగా అవతరించి తీయని తెలుగు భాషను రూపురేఖలు దిద్దుకొని రెండువేల సంవత్సరాల మహోజ్వల చరిత్ర గల్గిన జాతికి

అది సంబరం కాక మరేమిటి?

ఏడులు పూడులు - ఎదురుచూచిన
ఇష్టుల కూటమి - ఈ నాడు
ఆంధ్ర ప్రదేశము - ఈ నాడు
అవతరించినది - ఈ నాడు

ఏడులు పూడులు ఎదురుచూచిన ఇష్టుల కూటమి - ఎటువంటి విధంగా ఉంది?

అందరిపాలిట అమర తరువుగా
ఆంధ్ర ప్రదేశము ఈ నాడు
అవతరించినది - ఈ నాడు

ఎవరి భిక్ష ఇది? కవి అది కూడ పేర్కొన్నాడు.

"గట్టిగుండెగల - పొట్టి శ్రీరాములు
పెట్టిన బిడ్డగ ఈనాడు
తెలుగునాడులో
తెలుగుల వందుగ
తెచ్చెను కానుక ఈనాడు.

ఈ తెలుగుల వందుగ తెచ్చే కానుక ఏమిటి?

"చెలిమి కలిమిలో తలచిన రీతిగా
బలము పెరిగెను - ఈ నాడు
చెలిమి కలిమితో బలం పెరగడమే ఈ కానుక!

ముక్కోటాంధ్రుల
మొక్కులు చెల్లగ
ఒక్కటై ఆంధ్రము. ఈనాడు
సామరస్యము - సంమీళితము
సహజీవనము ఈ నాడు

ఈ సహజీవన నెయ్యమువేళ కయ్యము వలదని కూడా కవి హెచ్చరించాడు.

ఇవీ 1956 నవంబరు 1 వ తేదీన ముక్కోటి ఆంధ్రులు ఒక్కటైన రోజున తెలంగాణా ప్రముఖ కవులలో ఒకరైన-

కాళోజీ కవి - గంటముదాల్చిన
కవిత సుమములు.

నెయ్యము వేళల కయ్యము వలదని కాళోజీ చెప్పిన తియ్యనిమాటలు ఈనాడు ఏమవుతున్నాయి?

* * *

విశాలాంధ్ర "ఆశయ సిద్ధికై" పులకించిన హృదయంతో తెలంగాణా మధుర కవి శ్రీ సి. నారాయణరెడ్డి ఆనాడు తెలుగు తమ్మునికి అర్పించిన పాట.

గగన పుష్ప మనుకొన్న
రాష్ట్ర పది
కనుల ముందు వికసించె
శశి విషాణ మనుకొన్న ఆశయం
విశాలాంధ్ర సిద్ధించే

ఇది కేవలము స్థానీయమని అనుకోవద్దని కవిచేసిన హెచ్చరిక.

"ఈ విశాలతను కేవలమ్ము
స్థానీయమంచు అనుకోకు
ఇన్నినాళ్ళు అనుకొన్నచో
విమూలించు కింద పడిలోకు

పాత గుండెలను ఒక్కసారి సంప్లావితమ్ములు జేసి - భూతకాలమను గోతిత్రవ్వి, గుణశాత కుంభమును తీసి - నేటి కాలమను నీటమున్ని మంచిముత్యములను తీయవలసిందిగా కవి ఆదేశం!

"పీఠి మానవికి - సౌరవానికి
జేర భావమును త్రుంచి
స్వర్గమన్న శూన్యమ్ము గాదంచు
నమూనమును చూపించి తెలుగునకు

మన గర్గినప్పుడే ... అప్పుడే సార్థక మ్మాంధ్రులను అని కవి కేవలం రాష్ట్ర సాధనలోనే పంతృప్తి చెందక సామాజిక న్యాయం వైపు సాగిపోవాలనిశంఖారావం చేశాడు. ఇలా సాగిందాకాలంపే అసూయ లకు, మా యలకు లొబడకుండా ఉండాలిసుమా! అని కూడా బహుపరాకులు చెప్పాడు కవి:

"ఈ విశాలత పేరేమియందువా?
ఇది మనోగతమ్మ సుమ్మ
ఇది అసూయలకు ఇద్ది మాయలకు
ఎన్నో మైళ్ళ దూరమ్ము
ఈబహుపురాక్ విస్మరించడం తెలుగు జాతికి తగునా?

* * *

విస్తరాంధ్రము పెలిసిన రోజున పెలిగిన "తెలుగు వెలుగు" దాపుటా విశ్వ పరిధి నందు కొనాలని ఆశించుతూ "ఇందు ర్తి" ఏమన్నాడో వినండి!

పెలసిన విస్తరాంధ్రమున
వెన్నెల జల్లుగ, మూడుకోళ్ల
తెల్గుల చిరకాల వాంఛితము
కొత్త మొగంబుల తృప్తివానగా
జలజలరాలు పుప్పొడుల
తాలుల కమ్మని తేనెవాలుగా

తాలువారాలని కలలుగన్నాడు. ఇది బలమగునొక్క యుద్యమ తపః ఫలమైన విముక్తిబాట తప్ప మరొకటి కాదని అన్నాడు కవి.

"కనుటక్రుల్ తొలుకొడ
నాంధ్రమ్ము తెలంగాణమ్ముగా
రెండు నైదను ఖండంబులు
కొగిలించుకొనియెన్

ఆ ఆనంద బాష్పాలు ఇంకా ఆరలేదు. అప్పుడే తెలుగుతల్లి కళ్ళలో దుఃఖ క్రమువులా? ఏమైంది తెలుగు జాతికి? ముక్కోటి తెలుగు ప్రజల తీయని కల ఏమైంది? ఏమవుతూంది?

సోవియట్‌లో తెలుగుభాషాధ్యయనం

మాదేశంలో భారతీయ భాషల అధ్యయనం దెబ్బై ఎనభై సంవత్సరాల చరిత్రగలది. గత శతాబ్దివరికి ఈశతాబ్దిఆరంభంలో సంస్కృత భాషకి సంబంధించిన కొన్నిపుస్తకాలు, వ్యాసాలుప్రచురింపబడ్డాయి. సోవియట్ భారదేశాలమధ్య స్నేహ, సహకార సంబంధాలు పెంపొందుతూండగా సోవియట్‌లో భారతీయ భాషా అధ్యయనం పట్లఅత్యంత శ్రద్ధా సక్తులు తీసుకుంటున్నారు. భారతీయ భాషలనుమాస్కోలోనూ లెనిన్‌గ్రాడ్‌లోనూ, తాష్కెంట్‌లోనూ వివిధ ఉన్నత పెరందిరీ విద్యాసంస్థలలో బోధించుతున్నారు. భారతీయ భాషలలో పుస్తకాలను వెలువరిస్తున్నారు, రేడియో ప్రసంగాలు ప్రసారిత మవుతున్నాయి.

ఏదో కారణంచేత కొంతకాలంపాటు మాదేశంలో అధ్యయనం చేయబడు తూండిన భారతీయ భాషా పుటుంబంలో తెలుగుభాష అనాథ శిశువైంది. మొట్ట మొదటినుండి హిందీ, ఉరుదు, బెంగాలీ భాషలను అధ్యయం చేస్తూండేవారు.

ఆంధ్రుల గురించి తొలి పరిశోధన 1953 లో జరిగింది. ఆంధ్ర రైతుల జాతీయోద్యమానికి సంబంధించిన విషయంపై శ్రీమతి కోర్య షెత్రానిచేవ తన థీసిస్‌ను సమర్పించారు.

ఆ తరువాత 1956 లో "ప్రగతి" ప్రచురణాలయంలో తెలుగులో పుస్తకాలను వెలువరించడం మొదలుపెట్టారు

ప్రస్తుతం తెలుగుభాషకి సంబంధించిన కృషి నాలుగు విధాల జరుగుతున్నది. విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన ఆసియా ప్రజా విద్యాసంస్థలో తెలుగు సాహిత్యంలో శ్రీమతి కోర్య షెత్రానిచేవ పరిశోధన చేస్తూంది. ఈనాటి వరకు మహాకవి శ్రీ శ్రీ గారు గురించి కొన్ని వ్యాసాలను, యుగకర్త గురజాడ గురించి ఒక పుస్తకాన్ని, తెలుగు సాహిత్య పరిణామ చరిత్ర అనే ఒక పుస్తకాన్ని వ్రాశారు.

"ప్రగతి" ప్రచురణాలయంలో వన్నెండు సంవత్సరాలనుండి అనువై పుస్తకాలను పైగా తెలుగులో అనువదించి మొత్తంమీద 2 500000 ప్రతులకుపైగా ప్రచురించాం, ఆ సంస్థలో నేను సంపాదక స్థానంలో పనిచేస్తున్నాను.

తెలుగులో రెండేళ్ళక్రితం మాస్కోనుండి రేడియో ప్రసంగాలు ప్రారంభించారు.

లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయంలో ఆరు సంవత్సరాల క్రితం తెలుగు భాష అధ్యయనం ప్రారంభమైంది. ఆ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు రష్యన్ ఉపాధ్యాయుడు నికిత గూరోవ్‌గారి దగ్గరనూ కీ॥శే॥ శ్రీమతి యం. అదిలక్ష్మిగారి దగ్గరనూ ప్రొఫెసర్ కోగారావుగారిదగ్గరనూ తెలుగు భాష పఠించి గత

(సోవియట్‌లో తెలుగు భాషను అధ్యయనంచేసి - తెలుగు పుస్తకాలు ప్రచురించే ప్రగతి ప్రచురణాలయానికి సంపాదకురాలుగా వున్న శ్రీమతి జెనిత్ స్వెత్లానా స్వయంగా తెలుగులో రాసిన ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము. ఈమె ప్రస్తుతం ఆంధ్రుల ఆచార వ్యవహారాలు-పలు ప్రాంతాలలో భాషా ఉచ్చారణ తీరు అధ్యయం చేసేందుకు ఆంధ్ర దేశం వచ్చివున్న విషయం పాఠకులకు విదితమే)

సంవత్సరంలో ఇద్దరు యోగ్యతా పత్రాలు పొందారు. ప్రస్తుతం వీరిలో ఒకామె "ప్రగతి" ప్రచురణాలయంలో పనిచేస్తున్నారు. మరొకరు మాస్కో రేడియోలో పనిచేస్తున్నారు. 1968 లో మరొక బడుగురు విద్యార్థులు లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయంలో ప్రవేశించారు.

శ్రీమతి జెనిత్ స్వెత్లానా

ఈ విధంగా ప్రస్తుతం తెలుగు భాషారంగంలో కొద్దిమందిమాత్రమే వున్నారు. క్రమేపీ మా దేశంలోని విస్తృత పాఠక లోకానికి తెలుగువాఙ్మయ సాహిత్యంతో పరిచయం చేయడానికి ప్రచురిస్తున్నాం. ఈ పనిలో మాస్కోలో నివసిస్తూ పనిచేస్తున్న ఆంధ్రులు గొప్ప సహాయం చేస్తున్నారు. 1956 లో డా॥ కొలదల సీతారామయ్యగారు శ్రీ ఏటుకూరి బలరామమూర్తిగారు రచించిన "ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర" రష్యన్‌లో అనువదించారు.

తెలుగు అధ్యయనంచేసేవారికి ఈ పుస్తకం గొప్ప సేవచేసిందని చెప్పడం అతిశయోక్తి కాదేమో. ఈ పుస్తకం వెలువడిరవెంటనే అమ్ముడై పోయింది. డా॥ ఉప్పుల లక్ష్మణరావుగారు తెలుగు సాహిత్యంగురించి. ఆంధ్రుల ఆచారవ్యవహారాలనుగురించి కొన్ని వ్యాసాలను రాశారు. కీర్తిశేషులు శ్రీమతి ఆదిలక్ష్మి "తెలుగు ప్రజల గేయాలు" అనే ఒక సంపుటిని ప్రచురించారు.

త్వరలో రష్యన్ భాషలో తెలుగు సమకాలిక ఉత్తమ రచయితల కథల సంపుటి ఒకటి వెలువడుతూంది. చలం, పాలగుమ్మి పద్మరాజు, బుచ్చిబాబు, ముని మాణిక్యం, కె. కుటుంబరావుగార్ల కథలు ఎంచి ఈ సంపుటిలో చేర్చాం. పిల్లలకోసం వారణాసి సత్యనారాయణగారి "అల్లరి గోపి" "అద్భుత యాత్ర" అనే కథ బాలసాహిత్య ప్రచురణాలయంలో ప్రచురించబడుతోంది.

రమారమి పది ఏళ్ళకాలం పట్టిన తెలుగు-రష్యన్ నిఘంటువు పూర్తి చేయబడుతుంది. మా వద్దకాల్లో రష్యన్ తెలుగు నిఘంటువు కూడా వుంది.

తెలుగు సాహిత్యం కాకుండా భాషలో కూడా కొన్ని పరిశోధనలు జరుగుతున్నాయి. ఆంధ్రవ్యాకరణ ప్రథమ సూత్రాలు శ్రీమతి షెత్రానిచేవ రాశారు. శ్రీ ఒకీత గూరోవ్‌గారు, నేనూ కొన్ని వ్యాసాలు రాసి ఈ రంగంలో ఇంకా పరిశోధనలు జరుపుతూన్నాం.

విస్తృత పాఠకలోకానికి తెలుగు సాహిత్యాన్ని పరిచయం చేయడంలో మేము ఎదుర్కొన్నగొప్పచిక్కు- ఈ రంగంలో పనిచేసేవారి సంఖ్య తక్కువగా ఉండటమే. నవలలను, కథలను రష్యన్‌లో అనువదించడానికి ఉబలాటపడుతున్నాం - అయితే ప్రతి రోజుకి 24 గంటలుమాత్రమే. తెలుగు సామెత చెప్పాలంటే "ఆకలి ఆకాశమంతా గొంతుక సూదిలంత" అయితే మా ఉడుతాశక్తితో మేము ఎదుర్కొన్న చికాకులన్నీ అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం.

చెట్లుపన్ను ముందరా ఇవ్వడంలో జాప్యం

ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఖమ్మం జిల్లా గీత పనివారల సంఘ నాయకుని విమర్శ

ఖమ్మం, జనవరి 29

తెలంగాణా గీత పారిశ్రామిక సహకార సంఘాలకు వాపసు యివ్వాల్సిన డబ్బును కనీసం ఈ సంవత్సరపు చెల్లింపులోనైనా ముందరా ఇవ్వడంలో జాప్యంచేస్తూ, సంఘాలను తీవ్ర ఆర్థిక యిబ్బందులకు ప్రభుత్వం లోనుగావిస్తూందని విమర్శిస్తూ ఆంధ్రప్రదేశ్ గీత పనివారి సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ సంపెట రామారావు క్రింది ప్రకటన చేశారు:

తెలంగాణా ప్రాంతంలో కల్లు గీయు చెట్లపై 25 శాతం, అంతకు మించి పన్ను విధిస్తూ ప్రభుత్వం 1967 ఆగస్టు 22 న ఉత్తర్వును జారీచేసింది.

ఈ ఉత్తర్వు మూలంగా ఖమ్మంజిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలైన బూర్గంపాడు తాలూకాలో తాటి, ఈతచెట్లకు ఒకే ధరగా, చెట్టుకు 4రూ. ఉన్నపన్ను 10రూ. లకు, ఇల్లెందు, కొత్తగూడెం తాలూకాలలోని కొన్ని ప్రాంతాల్లో చెట్టుకు 8 రూ. వరకు పన్ను అధికమైంది.

ఈ ఉత్తర్వును పవాల్‌చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో గీత పారిశ్రామిక సహకార సంఘాలచేత, వేలంపాట దారుల చేత రిట్ పిటిషన్లు దాఖలు చేయబడ్డాయి.

అదనపుపన్ను నిలుపుదల చేస్తూ పిటిషన్ల వరకు హైకోర్టు స్టే గ్రాంట్ చేసింది. స్టే ఉత్తర్వు అందరికీ ఉపయోగపడేలా జనరల్ స్టే అర్థమును జారీచేయమని ఆ నాడే గీతపారిశ్రామిక సంఘాలు, శాసనసభ్యులు ప్రభుత్వాన్ని కోరినప్పటికీ అందరికీ వర్తింపజేయలేదు.

చివరకు హైకోర్టు హెచ్చింపు వుత్తర్వు చెల్లనేరదని కొట్టివేసింది.

రెండుమాసాల తదుపరి హైకోర్టు తీర్పు దృష్ట్యా, అదనపు చెట్టుపన్ను వసూలు చేయరాదని జిల్లా అధికారులకు ఒక మెమోరాండం పంపినది.

అప్పటికి 1967-68 సంవత్సరపు కౌలుదార్లు చెట్టుపన్ను, నెలఅద్దెలు, ఏకొద్దిమందో తప్ప ఎక్కువభాగం చెల్లించారు.

చెల్లించని కొద్దిమందికి అదనపు శిస్తు తిరిగి ముందరా చూచుకోబడినది. ముందరాచూచుకొనగావాపసు యివ్వాల్సినదే అలాగేవున్నది.

1967-68లో పూర్తిగాచెల్లించినవారి వాపసు పైరం 1968-69 చెల్లింపులలో ముందరాచూచుకొనుటకుగాని, తగినసంవత్సరం లీజులేని వారికి నగదుగా తిరిగి యివ్వడంలోగాని, ప్రభుత్వం జాప్యం చేస్తున్న ఫలితంగా గీత కార్మికులు తమవున్న కొద్దిపాటి అస్తి పాస్తులను వడ్డీ వ్యాపారులకు తనఖాపెట్టి, అప్పులు తెస్తూ తమ సంఘాలను నిర్వహిస్తున్నారు.

తమకు చెల్లించిన డబ్బులో తాను చెల్లించాల్సిన డబ్బునుండి ముందరా చూచుకునేందుకే యింత జాప్యం చూపుతున్న ప్రభుత్వంలోని రెడ్‌టేపిజం చక్కగా ప్రదర్శిత మవుతుంది.

కనుక యిప్పటికైనా ప్రభుత్వం వెంటనే ముందరా చూచుకొనుటకు తగిన శ్రద్ధ తీసుకొని సంఘాల దుణభారాన్ని నివారించాలని శ్రీ రామారావు తన ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

ప్రాథమికోపాధ్యాయ మహాసభకు విరివిగా ప్రతినిధులు

అన్ని జిల్లాలనుండి వచ్చుటకు సన్నాహాలు

ఏలూరు, జనవరి 29

ఫిబ్రవరి 8, 9 తేదీలందు ఏలూరులో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ మహాసభలకు వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులుగా హాజరవుటకు ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంతో ఆయత్తపడుచున్నారు. ఇప్పటికి రాష్ట్ర ఆఫీసుకు చేరిన ఉత్తరాలను బట్టి కడపజిల్లా నుండి 50, కర్నూలు జిల్లా నుంచి 30, నెల్లూరుజిల్లా 50, గుంటూరు 50, కృష్ణాజిల్లా 100, తూర్పుగోదావరిజిల్లా 40, విశాఖనుండి 20, పశ్చిమగోదావరి జిల్లా నుండి 160 మంది హాజరుకాగలరు. ఒక్కగన్నవరం సమితినుండి మాత్రమే 50 మంది, దివితాలూకానుండి 20 మంది రాగలమని ఉత్తరాలు వ్రాశారు.

కొంతమంది ప్రత్యేక బస్సులు వేసుకొని రాగలమని వ్రాస్తున్నారు. రాష్ట్రంలోని పదిహేను జిల్లాలలో మహాసభ విషయమై విరివిగా ప్రచారం జరుగుతున్నది.

మహాసభ కార్యక్రమం కరపత్రాలు అచ్చులోవున్నవి. ఒకటవ తేదీకి ఆయా జిల్లా, తాలూకా కేంద్రాలకు పంపబడ్డాయి. కరపత్రముల కొరకు ఆగకుండా మహాసభ ప్రచారాన్ని సాగించి ఎక్కువమందిని సమీకరించాలని రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రకటిస్తున్నారు.

ప్రతినిధులందరకు ఉచిత భోజన సౌకర్యం కల్గించుటకు - ఏలూరు పట్టణంలో గల కార్యకర్తలు విధి విరామం లేకుండా విరాళాలను వసూలుచేస్తున్నారు. దాతలనుండి మంచి ప్రోత్సాహం లభిస్తున్నది.

మిగతా అన్ని ఎక్స్‌పెన్స్ ప్యాసెంజర్లలో దిగువారు పవరుపేట స్టేషనులో దిగాలి.

ప్రతినిధులు 8 వ తేది ఉదయం 7 గంటలలోగా ఏలూరు చేరుకోవాలి.

బస్‌స్టాండు వద్దను రైల్వేస్టేషనువద్దను వాలంటీర్లు వుంటారు.

ప్రతినిధి దుసుము రెండు రూపాయలు వుంటుంది.

ఉపాధ్యాయ మహాసభ ప్రతినిధులకు సూచన

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) ఫిబ్రవరి 8, 9 తేదీలలో ఏలూరులో జరుగనున్న మహాసభలకు వచ్చే ప్రతినిధులకు ఆహ్వాన సంఘం ఈ దిగువ సూచనలు చేస్తున్నది.

అన్ని జిల్లా సంఘాల కార్యదర్శులు వారి జిల్లాలనుండి వచ్చే ప్రతినిధుల పేర్లను ఫిబ్రవరి 5 వ తేదీలోగా రాష్ట్ర ఆఫీసుకు చేరునట్లు పంపాలి.

మహాసభలు స్థానిక వై. యం హెచ్. ఎ. (కళాక్షేత్రం) హాలులో జరుగుతాయి.

ప్రతినిధులకు ఉచితవసతి భోజనములు ఏలూరు బస్‌స్టాండు ప్రక్కనే గల దేనరపల్లి ఆంజనేయులు సత్రములో ఏర్పాటు చేస్తున్నాం.

దేనరపల్లి ఆంజనేయులుగారి స్వతమ పవరుపేట రైల్వే స్టేషన్‌కు దగ్గరలో ఉన్నది. ఈ స్టేషనులో మెయిల్ బండి మాత్రం ఆగదు. మెయిల్ బండిలోవచ్చువారు ఏలూరు స్టేషన్‌లోనే దిగవలెను.

తూ॥పాక్ కుట్రకేసు విచారణ

ఢాకా, జనవరి 28

తూర్పు పాకిస్తాన్‌ను వేరుపరచడానికి తను ప్రయత్నించలేదని ప్రతిపక్ష నవామీ లీగ్ నాయకుడు షేక్ ముజిబార్ రహమాన్ నేడిక్కడ ప్రత్యేక ట్రిబ్యునల్ ముందు చెప్పారు.

ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ఈ ట్రిబ్యునల్ రహమాన్ మరో 34 మంది తూర్పు పాకిస్తాన్ జాతీయులను గత జూన్ నుండి విచారణ జరుపుతున్నది.

భారత దేశం సరఫరా చేసిన ఆయుధాలు, డబ్బులో తిరుగుబాటు చేసి తూర్పు పాకిస్తాన్‌ను విడదీయాలని ప్రయత్నించారని వారిపై అభియోగం మోపారు.

తాను నేరస్థులము కాదని తెలిపారు.

టీచర్ల గురించి ప్రభుత్వ ఆదేశాలు

ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలు వినియోగించుకోవాలని శ్రీ విజయరామరాజు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 29

అక్టోబరు తర్వాత పదవీ విరమణ గావించే టీచర్ల విషయమై, 1-5-67 తర్వాత నియమింపబడిన టీచర్ల తొలగింపు విషయమై కర్నూలుజిల్లా హైస్కూలు హెడ్మాస్టర్ల ఇంక్రిమెంట్ల విషయమై ప్రభుత్వం ఆదేశాలు టీచర్లకు అనుకూలంగా జారీచేసిందని వాటిని వుపయోగించుకొనుటలో కార్యకర్తలు కృషి చేయాలని. శాసనమండలి సభ్యులు శ్రీ విజయరామరాజు ప్రకటిస్తున్నారు.

అక్టోబరు 1 వ తేదీ తరువాత 55 సంవత్సరములు నిండి రిటైర్డు కావలసిన టీచర్లు. ఆ విద్యాసంవత్సరం పూర్తిఅయ్యేవరకు పని చేయాలన్న సౌకర్యమును శాశ్వతంచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుచేసిన విషయం పాఠకులకు తెలుసు.

అయితే ఈ ఉత్తర్వు 58 మరియు 60 సంవత్సరాలు నిండినవారికి (అక్టోబర్ 1 వ తేదీ తర్వాత రిటైర్డు అయ్యే టీచర్లకు) వర్తింపచేయబడలేదు. అందేగాక 30-11-67 తేదీ తర్వాత 55 సంవత్సరాలు నిండిన టీచర్లు హైకోర్టు స్టే ఉత్తర్వు ద్వారా కొంతకాలం పనిచేసి. ఆ తర్వాత హైకోర్టు తీర్పునుసరించి ప్రభుత్వ తుది ఉత్తర్వు ప్రకారంగా 1968 అక్టోబర్ 1వ తేదీ తర్వాత రిటైర్డు అయిన టీచర్లకుసైతం ఈసౌకర్యం కల్గించబడలేదు. ఇందుకై ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయగా 58 మరియు 60 నిండినవారికి హైకోర్టు స్టేలో వుండి - అక్టోబర్ 1 వ తేదీ రిటైర్డు చేయబడినవారికి పై సౌకర్యమును వర్తింపచేస్తూ ప్రభుత్వం ఆదేశాలు పంపింది

1-5-67 తర్వాత నియమింపబడ్డ టీచర్లు

1-5-67 తర్వాత నియమింపబడిన టీచర్లను తొలగించాలన్న మునుపటి ఉత్తర్వును పున ఆందోళన వలితంగా ప్రభుత్వం రద్దు చేసిన విషయం. అలా తొలగించిన టీచర్లను తిరిగి చేర్చుకోవాలని చెప్పిన విషయం మీకు తెలుసు.

అయితే మొదటి ఉత్తర్వు మేరకు కొన్ని మేనేజిమెంట్లు టీచర్లను కంటిన్యూ చేసినవి. ఆ విధంగా కంటిన్యూ అయిన టీచర్లకు - ప్రభుత్వం తన ఉత్తర్వు వచ్చిన వరకు గల మధ్యకాలానికి జీతం యివ్వవచ్చునాయన్న సమస్య వచ్చింది. ఇవ్వవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది అంతేగాకతొలగింపుచేయబడినవారుఅందరూ చేర్చుకోబడినా-ఇంకనూ పోస్టులు వున్నచో - ఆ స్థానాలకు సెంపరరీగా టీచర్లను నియమించుకోవచ్చుననికూడా ప్రభుత్వం ఆదేశించింది.

కర్నూలుజిల్లా హైస్కూల్ హెడ్మాష్టర్ల ఇంక్రిమెంట్లు

కర్నూలు జిల్లాపరిషత్తు హైస్కూళ్ళలో హెడ్మాష్టర్లుగా చాలామంది నాన్ పాసల్ మరియుఅన్‌క్వాలిఫైడ్‌గా గతంలో నాల్గయిదు సంవత్సరాలు పనిచేశారు. హెడ్మాష్టర్లకు సంబంధించి జిల్లా పరిషత్తువారు పానల్ తయారు చేయనందుననూ, క్వాలిఫైడ్‌వారు కొద్దిగా కొరతగా వున్నందుననూ ఈ పరిస్థితి ఏర్పడింది. కారణాలు ఏమైనా చారందరూ హెడ్మాష్టర్ల డ్యూటీని నిర్వహించారు.

అందువల్ల వారికి ఆలిస్టులో సెంపరరీ ఇంక్రిమెంట్లు రావలసివుంది. అలా ఇవ్వవచ్చునని ఆర్థికశాఖ ఉత్తర్వులు నిర్దేశిస్తున్నవి. గత శాసనమండలిసమావేశాలలో విద్యామంత్రి, కార్యదర్శిగార్లతో నేను దర్శించినదేగాక మెమోరాండం సమర్పించాను. కర్నూలు జిల్లా పరిషత్‌కూడ అనుకూలంగా సిఫారసు చేసింది. వీని ఫలితంగా ప్రభుత్వం, ఆ కాలంలో హెడ్మాష్టర్లుగా పని చేసిన నాన్ పానల్ మరియు అన్‌క్వాలిఫైడ్ హెడ్మాష్టర్ల కందరకూఇంక్రిమెంట్లుఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. డి.పి.ఐ. గారినుండి త్వరలో జిల్లా పరిషత్తుకు ఉత్తర్వులు రాగలవు. పై మూడు ఉత్తర్వులు సత్వరంగా అమలు జరుగుటకు కార్యకర్తలు కృషిచేయాలని కోరుతున్నాను.

హార్లిక్స్ ఫ్యాక్టరీ రాజమండ్రి వద్ద స్థాపించాలి

ప్రాంతీయ చిన్నతరహా పారిశ్రామిక వేత్తల సమావేశం తీర్మానం

రాజమండ్రి, జనవరి 29

ప్రయివేటురంగంలో స్థాపించనున్న హార్లిక్స్ ఫ్యాక్టరీ రాజమండ్రి చుట్టుప్రక్కలనే స్థాపించాలని, ఇటీవల ఇచ్చట సమావేశమైన ప్రాంతీయ చిన్నతరహా పారిశ్రామిక వేత్తల, ప్రభుత్వాధికార్ల, బ్యాంకుఏజంట్ల సమావేశం తీర్మానించింది.

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జనవరి 25న సబ్ కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారధి అధ్యక్షతను రాజమండ్రి ప్రాంతీయ చిన్నతరహా పారిశ్రామిక వేత్తలు, పారిశ్రామిక అధికార్లు, బ్యాంక్ ఏజంట్లు, బ్లాక్ డెవలప్‌మెంటు అధికార్లుసమావేశంజరిగింది.

సమావేశం ఉద్దేశాన్ని వివరిస్తూ సబ్ కలెక్టర్ "ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుగోదావరి జిల్లాపారిశ్రామికంగాఅభివృద్ధి చెందుతోందని ఇంకాంతో అభివృద్ధి చెందాలని. రాజమండ్రి చుట్టుప్రక్కల జాతీయ రహదారుల నానుకుని భూమి, నీరు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలతో చాలావనరులు కలవని. చిన్నతరహా పరిశ్రమలకు స్టేట్‌బ్యాంక్ సహాయం చేయడానికి ముందుకువస్తోందని, ధనికులు, పరిశ్రమలపట్ల ఉత్సాహంగలవారు ముందుకు వస్తే వారికితోడ్పడ్డానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని అన్నారు.

కాకినాడ పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్, శ్రీ కె. వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగంలో ముందున్న పరిశ్రమలలో వెనుకబడి వుందనీ, పరిశ్రమలలో అన్నివిధాల సువ్యవస్థితమైన వాతావరణం కల తూర్పుగోదావరి జిల్లాలో వివిధ రకాల నూతన పరిశ్రమలను స్థాపించుటకు ఉత్సాహవంతులైన పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలనీ, నూతనంగా పరిశ్రమలనుస్థాపించే వారికి స్థలం ధరలోను, విద్యుచ్ఛక్తి, నీటి ఛార్జీలలోనూ కిఫాయితీ చూపించడమే కాక, ప్రభుత్వం అమ్మకం పన్నులోకూడా చాలా ఉదారంగా ఉండతలపెట్టిందని అన్నారు.

స్టేటుబ్యాంకు ఏజంటు, సబ్‌ఏజంటు తదితర బ్యాంకులఏజంట్లు డబ్బు కంటే కూడా ఆయా పరిశ్రమల విషయంలో సాంకేతిక పరిజ్ఞానం పరిపూర్ణంగా కలవారి అవసరం చాలావుంది కనక వారి తోడ్పాటు కొరకు ముఖ్యంగా ప్రయత్నించాలని సాంకేతిక నిపుణులు స్వయంగా లాభే పరిశ్రమలను స్థాపించడానికి ముందుకువస్తే బ్యాంకులు వారికి కావలసిన అర్థిక వనరులను పూర్తిగా చేకూర్చడానికి సిద్ధంగావున్నాయనికూడావారు చెప్పారు.

శ్రీయుతులు కోర్సు తమ్మయ్య, మారిన సరసన్న, ఎన్. కె. శర్మ, లోయిగు లక్ష్మణరావు, దల్లా సత్యనారాయణ ప్రభృతులు ఈ సందర్భంలో ప్రసంగించారు.

తరువాత ప్రయివేటు రంగంలో స్థాపించనున్న హార్లిక్స్ ఫ్యాక్టరీని రాజమండ్రిచుట్టుప్రక్కలే స్థాపించాలని తద్వారా రాజమండ్రి చుట్టు ప్రక్కల పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడ్డట్లు కాగలదని చిన్న పత్రికల వారికి ప్రింటింగు ప్రెస్సు, పండ్లనునిలవచేయుయూనిట్టును, ఇనిజలము పై ఆధారపడ్డ గ్రాపైటు పరిశ్రమలు డంగ్‌స్టన్ పరిశ్రమ ఈ చుట్టు ప్రక్కల స్థాపించాలని పై సమావేశంలో తీర్మానించారు.

తరువాత ప్రయివేటు రంగంలో స్థాపించనున్న హార్లిక్స్ ఫ్యాక్టరీని రాజమండ్రిచుట్టుప్రక్కలే స్థాపించాలని తద్వారా రాజమండ్రి చుట్టు ప్రక్కల పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడ్డట్లు కాగలదని చిన్న పత్రికల వారికి ప్రింటింగు ప్రెస్సు, పండ్లనునిలవచేయుయూనిట్టును, ఇనిజలము పై ఆధారపడ్డ గ్రాపైటు పరిశ్రమలు డంగ్‌స్టన్ పరిశ్రమ ఈ చుట్టు ప్రక్కల స్థాపించాలని పై సమావేశంలో తీర్మానించారు.

ఆచంటలో సస్యరక్షణ పథకం

జిల్లా కలెక్టరుచే ప్రారంభోత్సవం

ఆచంట, జనవరి 29

పశ్చిమ గోదావరిజిల్లా పోడూరు పంచాయితీ సమితి ఆచంట గ్రామంలో ఈ నెల 22వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం స్థానిక మృత్యుంజయ కోఆపరేటివ్ బ్యాంకును దర్శించి, సస్యరక్షణ మందులను సహకార సంఘములద్వారా అమ్ముటకు ఏర్పరచిన కార్యక్రమమును ప్రారంభించారు. ఈ కార్యక్రమమును ప్రారంభిస్తూ కొందరికి సస్యరక్షణ మందులు జిల్లా కలెక్టరు విక్రయించారు.

సస్య రక్షణ కార్యక్రమమునకు ఎన్నిక చేయబడిన పొలములో జిల్లా కలెక్టరు వరసస్ప్రేయరుతో స్ప్రేయింగ్ కార్యక్రమమును ప్రారంభించాడు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ నెక్కంటి వెంకట జనార్దనరావు అధ్యక్షత వహించారు.

ఆర్యక్ విన్యాసములో జిల్లాకలెక్టరు వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమంలో సమితి డెవలప్‌మెంటు ఆఫీసరు, వ్యవసాయ విస్తరణాధికారి చూపుతున్న శ్రద్ధను కొనియాడుతూ మూడు వంటల కార్యక్రమం, కాంట్రాక్టు సస్యరక్షణ పథక

చతుర్థ ప్రణాళికలో రాష్ట్రాలవాటా కోత

న్యూఢిల్లీ, జనవరి 28

చతుర్థ ప్రణాళికలో ఇంతకుముందు అంచనా వేసిన రాష్ట్రాల వాటా రు. 6.500 కోట్లలో రు. 400 కోట్లను కోత విధించారు.

రు. 1500 కోట్లను అదనపు వనరులుగా సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు విము ఖత్వం చూపించిన కారణంగా పై కోత విధించారు

వచ్చేమాసంలో జరుగనున్న జాతీయాభివృద్ధి మండలి సమావేశానికి సమర్పించనున్న ముసాయిదా ప్రణాళికలో రాష్ట్రాలకు పెట్టుబడి మొత్తాన్ని రు. 6100 కోట్లను ప్రణాళికా సంఘం సిఫారసు ప్రతిపాదించి వచ్చును.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రణాళికా సంఘం జరపాలి జరిగినపుడు, అదనపు వనరులను సమీకరించడానికి పలు రాష్ట్రాలు అంగీకరించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానం చేసిన అదనపు వనరుల మొత్తం రు. 1000 కోట్లు మాత్రమే

కేంద్ర ప్రణాళికా పెట్టుబడిని రు. 8300 కోట్లుగా నిర్ణయించడంతో ప్రభుత్వరంగంలో ప్రణాళికా పెట్టుబడి మొత్తం రు. 14, 400 కోట్లకు తగ్గింది. గతంలో రు. 14.800 కోట్లుగా నిర్ణయించారు.

చతుర్థ ప్రణాళికా కాలంలో ప్రైవేటు రంగానికి పెట్టుబడి రు. 10.200 కోట్లు ఉంటుందని ప్రణాళికా సంఘం అంచనా వేసింది.

చతుర్థ ప్రణాళికలో తమకు ఎక్కువ వాటా కావాలని రాష్ట్రాల జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో రాష్ట్రాలు కోరనున్నాయి. ప్రధానంగా కేంద్ర సహాయం మొత్తాన్ని పెంచాలని, కేంద్ర ఋణాల చెల్లింపు విషయంలో మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు కోరనున్నాయి.

ఈ రెండు విషయాలలోనూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ లొంగకపోవచ్చును. కేంద్రం అదనపు వనరులు రాష్ట్రాలకు సమర్పించినట్లయితే తదనుగుణంగా కేంద్ర ప్రణాళికా వనరులు అంటే రు. 8.300 కోట్లు వనరులు తగ్గుతాయి.

చతుర్థ ప్రణాళికలో తమ వాటా తగ్గింపు పై రాష్ట్రాలు ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్త వచ్చును. కేంద్ర పెట్టుబడికి అవసరమైన రు. 2.500 కోట్ల అదనపు వనరులను సమీకరించడానికే కేంద్రమీనమేషాలు విన్నలేని పక్షంలో రాష్ట్రాల వాటాను తగ్గించడం సమంజసంకాదని రాష్ట్ర ప్రభుత్వాలు వాదించనున్నాయి.

రాష్ట్రాలకు తగ్గించిన పెట్టుబడి ప్రతిపాదికపై ప్రణాళిక రచనను ప్రణాళికా సంఘం సాగిస్తున్నది. దీని విషయమై ఉన్న వివాదాలన్నింటినీ జాతీయాభివృద్ధి మండలి నిర్ణయానికి వదలివేస్తున్నది.

ఫ్రాన్స్-సోవియట్ ప్రతిపాదనలకు బ్రిటన్‌తో డ్యాటు

కైరో, జనవరి 28

పశ్చిమాసియా సమస్యపై నాలుగు అగ్ర రాజ్యాల ప్రతినిధుల సమావేశం జరగాలన్న ఫ్రెంచి-సోవియట్ ప్రతిపాదనను బ్రిటన్ బలపరుస్తున్నదని అధికార వార్తాసంస్థ "అల్ అహరామ్" నేడు తెలిపింది.

అయితే ఈ సమావేశం గున్నార్ జారింగ్ శాంతి ప్రయత్నాలలో భాగంగా జరగాలని తెలిసినట్లు యీ పత్రిక వ్రాసింది.

నిన్న అధ్యక్షుడు నాజర్‌తో సంప్రదింపులు జరిపిన బ్రిటన్ విదేశాంగ వ్యవహారాల మంత్రి రాబర్ట్ ఈ విషయం చెప్పినట్లు తెలుస్తున్నది.

సోవియట్ సూచనలు ఇజ్రాయిల్ వైముఖ్యం

హాంబర్గ్, జనవరి 28

పశ్చిమాసియా సమస్యా పరిష్కారానికి సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనలు తమకు అమోదయోగ్యంకావు సరికదా, చర్చలకుకూడ యోగ్యమైనవి కావని ఇజ్రాయిల్ విదేశాంగమంత్రి అబ్బా ఇబాన్ ప్రకటించారు.

ఒక పశ్చిమ జర్మన్ పత్రిక కిచ్చిన యింటర్వ్యూ సందర్భంగా ఇబాన్ యీ విషయం చెప్పారు.

రష్యన్ ప్రతిపాదనలు నిష్పాక్షికమైనవి కావన్న అభిప్రాయాన్ని ఇబాన్ వెల్లడించారు.

పశ్చిమాసియా సమస్యా పరిష్కారం కోసం అక్కడే ప్రయత్నాలు జరగాలని ఇబాన్ అన్నారు.

యూరపియన్ రాజ్యాల వలసలకు పోయే మార్గ మధ్యంలో ఒకనాడు పశ్చిమాసియా ఉండేది. ఆ సామ్రాజ్యాలు అస్తమించి సందర్భం నేడు పరిస్థితి మారింది. పశ్చిమాసియా సమస్య నేడు ప్రపంచానికి అంతగా పట్టదని ఇబాన్ అన్నారు.

ముల్కీయేతరుల రిట్‌కు ప్రతివాదులు

హైదరాబాదు, జనవరి 28

తెలంగాణా ప్రాంతం వారికి కేటాయించిన ఉద్యోగాలలో పనిచేస్తున్న ముల్కీయేతరులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన ఆదేశాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేయబడిన రిట్ పిటిషన్‌కు ప్రతివాదులుగా వుంచినదానికి తెలంగాణా యిన్ టి.వో యూనియన్‌కు మరో యిద్దరికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు అనుమతి యిచ్చింది.

మహజన్ కమిషన్ నివేదిక అమలుకు మైసూర్ విజ్ఞప్తి

బెంగుళూరు, జనవరి 29

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు వివాదం విషయంపై మహజన్ కమిషన్ నివేదికను అమలు జరపకపోవడంపై సభ్యులు వ్యక్తం చేసిన, న్యాయబద్ధమైన అభిప్రాయాలను కేంద్రనాయకులకు తెలియజేస్తానని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ విన్నాసన పటలో హామీ యిచ్చారు.

న్యాయమూర్తి మహజన్ నివేదికను సమర్పించిన నాటినుండి. దానిని అవార్డుగా స్వీకరించి. మొత్తంగా అమలు జరపాలని రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేస్తున్నదని ముఖ్యమంత్రి ప్రశ్నోత్తరాల సమయంలో అసెంబ్లీ ప్రశ్నలకు జవాబుగాచెప్పారు.

తాము నివేదికను పరిశీలిస్తున్నామని సకాలంలో నిర్ణయం తీసుకుంటామని ప్రధాని ఉపన్యాసాని తనకు చెప్పారని శ్రీ పాటిల్ చెప్పారు. ఆ నివేదిక అమలులో కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఆసక్తిగాలు కలిగిస్తున్నారని ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యులు చేసిన ఆరోపణను తాను అంగీకరించడంలేదని ఆయన చెప్పారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ, అవార్డును అమలుజరుపుటలో కేంద్ర ప్రభుత్వానికి ఎదురౌతున్న చిక్కులేమిటో ఖచ్చితంగా తాను చెప్పజాలనన్నారు.

రహదారి దోపిడీలు

గత నవంబరు నుండి మైసూరు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 24 జాతీయ రహదారులపై దోపిడీలు జరిగాయి.

దొంగతనాలు పెరిగిన దృష్ట్యా జాతీయ, రాష్ట్ర రహదారులపై గస్తీని పెంచడం జరిగిందని ముఖ్యమంత్రిపాటిల్ సభకోచెప్పారు.

24 దొంగతనాలలోను రు. 24 వేల విలువగల సొత్తు, నగలు అపహరింపబడినాయని. 11 కేసుల్లో దర్యాప్తు జయప్రదమైనదని, 13 వేల వరకు సొమ్ము స్వాధీనం చేసుకోబడిందని తెలిపారు.

దొంగలతో పోలీసులు చేతులు కలిపారన్న ఆరోపణను ముఖ్యమంత్రి విరాకరించారు

సికింద్రాబాద్ ఉపఎన్నికకు నల్గురు పోటీ

హైదరాబాద్, జనవరి 28

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గానికి ఫిబ్రవరి 17 వ తేదీన జరిగే ఉప ఎన్నికలో నల్గురుఅభ్యర్థులు పోటీచేస్తున్నారు.

కాంగ్రెస్ తరపున శ్రీమతి వి. మాణిక్యమ్మ పోటీ చేస్తున్నారు.

ఈమెకాక శ్రీమతి. యమ్. జంగయ్య (రిపబ్లికన్) యమ్. కె. మాణిక్యరావు (ఇండిపెండెంటు) శ్రీ కె. వెంకటేశం (పి. యస్. పి.) పోటీ చేస్తున్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి రామారావు మృతి కారణంగా ఉ. పోటీ జరుగుతున్నది. ఆయన భార్య యిప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

అస్సాంలో కాల్పులు: ఇరువురి మృతి

గౌహతి, జనవరి 28

ప్రత్యేక రైల్వే రక్షకదళం కచార్ జిల్లా బదర్‌పూర్ బజార్ స్టేషన్ వద్ద జన సమూహంపై కాల్పులు జరిపిన ఫలితంగా ఇద్దరు అక్కడి కక్కడే మరణించారు. పలువురు గాయపడ్డారు.

కూరగాయలు అమ్మేవారికి రక్షణ దళానికి మధ్య తగాదా ఫలితంగా యీ కాల్పులు జరిగాయి. జిల్లా అధికారులు రక్షణదళాలను అరెస్టుచేశారు.

ఇరాన్ వరదల్లో 20 మంది మృతి

టెహరాన్, జనవరి 28

దక్షిణ ఇరాన్‌లో గతశతాబ్దంలో ఎప్పుడు సంభవించని వరదలవలన 30000 మంది నిర్వాసితులయ్యారు. మరొక 20 మంది మృతి చెందారు.

వరదలలో నష్టపోయినవారిని సురక్షిత ప్రాంతాలలో చేర్చేందుకు పెద్దయెత్తున సహాయ కార్యక్రమాలను జరుపుతున్నారు. వరదలలో ఇప్పటివరకు కనీసం 20 మంది మరణించినట్లు రెడ్‌క్రాస్ డైరెక్టర్ తెలియచేశారు.

వరదలవలన దాదాపు 50 గ్రామాలు నామరూపాలు లేకుండా పోయాయి. పట్టణాలలోని పారశాలలు, మసీదులు, రైల్వే వాగనులు, శిబిరాలు నిర్వాసితులతో నిండిపోయి వున్నాయని టెహరాన్ రేడియో ఈరోజు ప్రసారంలో తెలియ చేసింది.

సమష్టి చర్చలకై ఉస్మానియా విద్యార్థులకు ఆహ్వానం

—వాల్తేరు విద్యార్థులచే

విశాఖపట్నం, జనవరి 28

అందోళనసందర్భంగా ఏర్పడిన తప్పుడు అవగాహనలు తొలగించేదుకు, సమస్యలను పరిష్కారించేందుకు పరస్పర అవగాహనలను పెంపొందించుకునేందుకు వీలుగా సంప్రతింపులు జరిపేందుకు విశాఖపట్నం రావలసిందిగా కమిటీ ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి ప్రతినిధులనుకోరింది.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడేందుకు ఆంధ్ర యూనివర్శిటీకి చెందిన వివిధ కళాశాల ప్రతినిధులతో సంయుక్త కార్యాచరణకమిటీ ఏర్పడింది. అఖిలపక్ష సమావేశ నిర్ణయాల వలనవిద్యార్థినాయకులలో భవిష్యత్తులోఉద్యోగవకాశాలపై కలిగిన ఆపోహలను తొలగించేందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విశాఖపట్నం వచ్చి. విద్యార్థి ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించాలని సంయుక్త కార్యాచరణ కమిటి విజ్ఞప్తి చేసింది.

విద్యార్థుల ప్రదర్శన

ఆంధ్ర యూనివర్శిటీ కాలేజి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి విద్యార్థులు ఈరోజు పెద్ద ప్రదర్శన జరిపారు. ప్రదర్శనలో ఐ.టి.ఐ కాలేజి విద్యార్థులు కూడ పాల్గొన్నారు. తమంత ప్రదర్శనలంలను కలిసి మున్సిపల్ స్టేడియం వద్దకు వెళ్ళి ఒకేరంగ సభను జరిపారు.

ఆంధ్రుల సమైక్యత వర్ధిల్లాలి అని అన్నారు. బస్సులను ఈరోజు రద్దుచేశారు.

విద్యార్థి ప్రదర్శకులు వినాదాలు చేశారు. వన్నెండు సంవత్సరాలు అయినప్పటికి రక్షణలు అమలు జరపనందుకు బహిరంగ సభలో పాల్గొన్న వక్తలు ప్రభుత్వాన్ని విమర్శించారు.

భీమవరంలో విద్యాసంస్థల మూసివేత

భీమవరం, జనవరి 28

భీమవరంలో పాఠశాలలను, కాలేజీలను ఫిబ్రవరి 3 వ తేదీవరకు మూసివేస్తూ నేడు అధికారులు తెలపు ప్రకటించారు. పట్టణంలో సభలు సమావేశాలను నిషేధిస్తూ పోలీసు అధికారులు నిషేధాజ్ఞలను జారీచేశారు.

ఈరోజు కాలేజీ విద్యార్థులు ఆర్. టి. సి. బస్సుల ద్వారా పలవ గ్రామాలలో పర్యటించి, తెలంగాణా ఆంధ్రులపై దమన కాండను నివారించాలి. తెలంగాణా ఆంధ్రులకు రక్షణలు కల్పించాలి. రాయలసీమ, శ్రీకాకుళం జిల్లాలవంటి వెనుకబడిన ప్రాంతాలకు కూడా రక్షణలు అమలుచరచాలి అనే కోర్కెలు గల కరపత్రాలను పంచిపెట్టారు.

సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఇంకా ఇతర రైలు బస్సులను ఈరోజు రద్దుచేశారు.

ఆసియా ఫసిఫిక్ ప్రాంత పురోభివృద్ధి

న్యూజిలాండ్ ప్రధాని సంసిద్ధత

న్యూఢిల్లీ, జనవరి 28

ఆసియా ఫసిఫిక్ ప్రాంత మంతటా సాంఘిక ఆర్థిక పురోగతి సాధించడానికి భారత దేశంతో కలిసి పనిచేయాలని తమ దేశం ఉవ్విళ్ళూరుతున్నదని న్యూజిలాండ్ ప్రధాని కియిట్ హోలియో నేడిక్కడ అన్నారు.

ఆయన గౌరవార్థం ప్రధాని ఇందిరా గాంధి ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ యిటీవల సంవత్సరాలలో, ప్రాంతీయ సహకారాలు ప్రారంభం కావడం ఒక లక్షణం అయిందనీ, యీ దోరణిని నిరంతరం సాగించాలని తాముభావిస్తున్నామని అన్నారు.

తన స్వంత సమస్యలు యెన్ని వున్నా యీ ప్రాంతంయొక్క పురోగతికి దోహదం చేయడానికి భారతదేశానికి సాంకేతిక పారిశ్రామికశక్తివున్నదనితమభావిస్తున్నానన్నారు.

ప్రపంచ పురోగతి, అభివృద్ధి వికాసం కొరకు భారతదేశం నిరంతరం సహాయం చేస్తున్నదన్న తన అభిప్రాయం తన పర్యటనలో ధృవీకరించబడిందని అన్నారు.

ప్రధానితో చర్చలు

అంతకు ముందు ప్రధాని ఇందిరాగాంధీ, న్యూజిలాండ్ ప్రధానిమధ్య 70 నిమిషాలపాటు చర్చలు జరిగాయి. చర్చలలో వ్యాపార, ఆర్థిక సంబంధాలు ప్రధాన సమస్యలుగా వున్నాయి. అంతర్జాతీయ పరిస్థితిపై గూడా చర్చలు జరిపారు.

నిషేధశాఖ దాడుల్లో 665 క్వింటాల్స్ ధాన్యం పట్టివేత

హైదరాబాద్, జనవరి 28

గత వారాంతంలో రాష్ట్ర వ్యాప్తంగా నిషేధశాఖ జరిపిన దాడుల్లో రు. 3లక్షల విలువగల 665 క్వింటాల్స్ ధాన్యం స్వాధీనమైంది.

ఈ సందర్భంగా 58 మంది దొంగరవాణాదార్లనుమరో 7 గురు యితరులను అరెస్టు చేశామని నిషేధశాఖ పోలీసుసూపరింటెండెంటు శ్రీగురునారాయణరావు నేడు ఇక్కడ తెలిపారు.

మెదక్ జిల్లా సరిహద్దుగ్రామమైన మంజీరా పూర్ సమీపంలో గత శనివారం నిషేధశాఖ 75 బస్తాల బియ్యాన్ని చేరవేస్తున్న లారీని పట్టివేశారు. ఈ రవాణాకు బాధ్యులైన 12 మంది దొంగ రవాణాదారులను ఆ ముఠా నాయకుణ్ణి అరెస్టు చేశారు.

గుంటూరు జిల్లాలోని అమ్మనబ్రోలులో నాలుగు హోల్‌సేల్ దుకాణాలపై గత శుక్రవారం దాడిచేసి 145 బస్తాల బియ్యం జప్తు చేసుకున్నారు. నలుగురు డీలర్లయిన నారెల్ల కోటేశ్వరరావు, నారెల్ల కోటయ్య పెరకం కోటేశ్వరరావు, నల్లమోతు ప్రసాదరావులను అరెస్టు చేశారు.

అంతర్రాష్ట్ర సరిహద్దులో రైళ్ళపై 7 దాడులు జరిపి 30 మంది దొంగ రవాణాదారులను అరెస్టుచేశారు.

గుజరాత్‌లో తీవ్ర నీటి వడ్డాది

అహ్మదాబాదు, జనవరి 28

గుజరాత్‌లోని దాదాపు 2 500 గ్రామాలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇందులోని 332 గ్రామాల్లో నీటి వనరులు పూర్తిగా లేవు.

ఈ విషయాన్ని రాష్ట్ర రెవిన్యూమంత్రి ప్రేమ్‌జీభాయి ఖాకర్ నేడు యిక్కడ పత్రికా ప్రకటనలో తెలిపారు.

నీరు పూర్తిగా లభ్యం కాని ప్రదేశాల్లో టాంకర్ల ద్వారా నీరు చేరవేస్తున్నామనీ, జనసాంద్రత జిల్లాలోని నీటికొరత తీవ్రంగా వుందనీ నీటి సరఫరాచేసేందుకు ఆ జిల్లాలో రాదాపు 36,000 మందిని వినియోగిస్తున్నామని ఆయన అన్నారు.

507 సహాయక కార్యక్రమాల్లో ఒక లక్ష మందిని వినియోగిస్తున్నామనీ, 8 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంవుందని ఆయన అన్నారు.

జాతీయక దాపులను త్వరితంగా యిస్తున్నదనీ. అలువంటి దాపులు దాదాపు 4.000 దినసరి జిల్లాలో త్రవ్వబడ్డాయని ఆయన అన్నారు.

బారిసాల్‌లో కాల్పులు

9 మందికి గాయాలు

న్యూఢిల్లీ, జనవరి 28

తూర్పుపాకిస్తాన్‌లోని బారిసాల్ పట్టణంలో 144 సెక్షను ఉల్లంఘించి ప్రతిపక్షపార్టీలు జరిపిన ప్రదర్శనపై పోలీసులు కాల్పులుజరిపి 9 మందిని గాయపరిచారు.

ఈ విషయం పాకిస్తాన్ రేడియో తెలిపింది.

పోలీసులకు, ప్రదర్శకులకు జరిగిన సంఘర్షణలో అనేక మంది గాయపడ్డారు.

యు. పి. లో 30 సోషలిస్టులకు యస్. యస్. పి. మద్దతు

లక్నో, జనవరి 28

ఉత్తరప్రదేశ్ మధ్యంతర ఎన్నికల్లో పాల్గొనే 30 మంది కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను రాష్ట్ర ఎస్. ఎస్. పి. బలపరుస్తుంది.

ఈ విషయాన్ని ఉత్తర ప్రదేశ్ యస్. యస్. పి సంయుక్త కార్యదర్శి శ్రీ శంకర్ గుప్తా తెలియచేశారు. వారణాసి, గజియాపూర్, సుల్తాన్‌పూర్, బందా, జిల్లాలో కమ్యూనిస్టుపార్టీతో స్థానిక పద్ధతుల్లో చేసుకోవటం జరిగిందని ఆయన అన్నారు కొత్తగా ఏర్పాటు అయిన కిసాన్ మజ్దూర్ పార్టీకి చెందిన కొంత మంది అభ్యర్థులను కూడ పశ్చిమ జిల్లాలలో యస్. యస్. పి. బలపరుస్తుంది.

చిన్న కమతాలపై పన్నురద్దుచేయాలని. ఇరిగేషన్ సౌకర్యాలు చవుకలో కలిగించాలని యస్. యస్. పి. కోరుతున్నందువలన గ్రామీణ ప్రాంత యిబ్బందులతో ఎక్కువ ఓట్లు తమ పార్టీకి వస్తాయని శ్రీ గుప్తాతెలియచేశారు. జనసంఘ్, భారతీయ క్రాంతిదళాలు కూడ ఈ పనిదాలు చేపట్టినప్పటికి. ఐక్య సంఘటన ప్రభుత్వంలో వున్నప్పుడు జనసంఘ్ పీటిని వ్యతిరేకించిందని అన్నారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నుండి ఇద్దరి బహిష్కరణ

కలకత్తా, జనవరి 28

పశ్చిమ బెంగాల్ మధ్యంతర ఎన్నికల్లో పోటీచేస్తున్న అధికారవర్గ కాంగ్రెసుపార్టీ సభ్యులను వ్యతిరేకిస్తున్నందువలన యిద్దరు కాంగ్రెసు నాయకులను బెంగాల్ కాంగ్రెసు కమిటి 6 సంవత్సరాలపాటు పార్టీనుండి బహిష్కరించింది.

బహిష్కరించబడినవారి పేర్లు శ్రీ బంకిం చంద్రసర్దార్, శ్రీ తంచిలాల్‌సింగ్. వారిద్దరు 24, పరగణజిల్లాలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులపై పోటీ చేస్తున్నారు.

క్రికెట్ బంతిదెబ్బకు క్రీడాకారుని మృతి

తండూరు, జనవరి 28

గత ఆదివారం క్రికెట్ ఆడుతున్న బి. కామ్. విద్యార్థి శ్రీ రామకృష్ణన్(హిందీ పుచ్చమ్ కాలేజీ విద్యార్థి)కు సుడుట క్రికెట్ బంతి తగిలిన కారణంగా నిన్నటినిపోయాడు.

దెబ్బతగులగానే ప్రథమ చికిత్స జరిపిన అనంతరం ఆయన బాగానే కనిపించాడు. మరుసటిరోజు ఉదయం విగతజీవుడై అతని శయ్యపై పడివున్నాడు.

కేరళలో 180 సమూనా ధాన్య క్షేత్రాలు

పథకం తయారు

తిరువనంతపురం, జనవరి 28

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేరళలో 180 సమూనా ధాన్య క్షేత్రాలు ఏర్పాటు చేయడానికి పథకాన్ని కేరళ ప్రభుత్వం తయారు చేసింది. ఎర్నాకులం, త్రిచూర్ పాల్‌ఘాట్, కాలికట్ జిల్లాలలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 1 83 లక్షల రూపాయలు ఖర్చుఅవుతుంది.

ఈ విషయం నేడిక్కడ అధికార ప్రకటనలో తెలియచేయబడింది. సాగుచేయడంలో, రాష్ట్రీయ పద్ధతులలో వ్యవసాయదారులకు ప్రత్యక్ష శిక్షణ యివ్వడానికి యీ క్షేత్రాలు ఉద్దేశింపబడినాయి

ఇజ్రాయిల్ గూఢచారులకు ఉరిశిక్షలు

బీరూట్, జనవరి 29

ఇజ్రాయిల్ తరపున ఇరాక్‌లో గూఢచారి పర్యలు జరిపేందుకు కొత్తగా ఎవరైనా పూనుకుంటే, వారిని ఉరితీయాలని ఇరాక్ ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ఇరాక్ మంత్రి చెప్పారు.

బాగ్దాద్‌లోని కూడలి ప్రదేశాల్లోను, ఇరాక్‌లోని యితర ప్రదేశాల్లోను గూఢచారులను ఉరితీస్తామని ఇరాక్ సాంస్కృతిక, ప్రసార శాఖ మంత్రి అబ్దుల్లాసలాం పత్రికల వారికి చెప్పారు.

మంత్రి ప్రసంగంలోని ప్రధాన భాగాలు బాగ్దాద్ రేడియో ప్రసారం చేసింది.

అమెరికా విఫల యత్నం

ఇజ్రాయిల్ తరపున ఇరాక్‌లో గూఢచారి పర్యలు జరిపినందుకు ఉరిశిక్ష విధింపబడిన 14 మంది గూఢచారులను ఉరితీయకుండా తన వలనుబడిని ఉపయోగించేందుకు అమెరికా విఫల యత్నం చేసినట్లు నేడు అధికార వర్గాలు తెలియజేశాయి.

వాషింగ్టన్ బాగ్దాద్ మధ్య రాయబార సంబంధాలులేని కారణంగా భారత రాయబారి ద్వారా అమెరికా ప్రయత్నించింది.

అమెరికా హెచ్చరిక

ఇరాక్‌లో గూఢచారి చర్యలు జరిపినందుకు తొమ్మండుగురు యూదులను ఉరితీసినందుకు బదులుగా ఎట్టి కవ్వింపు చర్యలు జరపరాదని అమెరికా ఇజ్రాయిల్‌కు హెచ్చరిక చేసింది. ఇజ్రాయిల్‌లోని అమెరికా రాయబారి ద్వారా, ఇజ్రాయిల్ ప్రభుత్వానికి అమెరికా తన హెచ్చరికను అందజేసింది.

భారత్‌కు 3.39 కోట్ల డాలర్ల గోధుమలు

అమెరికా సమ్మతి

వాషింగ్టన్, జనవరి 29

భారతదేశానికి 3 39 కోట్ల డాలర్ల ఖరీదు గల గోధుమ అమ్మకానికి అమెరికా వ్యవసాయ శాఖ అనుమతి ఇచ్చింది. స్థానిక కరెన్సీలో ధనం చెల్లింపు జరుగుతుంది.

యూరప్ మార్కెట్‌లో వర్ధమాన దేశాలసరుకులప్రవేశం

దినేష్ సింగ్ విజ్ఞప్తి

బ్రస్సెల్స్, జనవరి 28

వర్ధమాన దేశాల వస్తువులు యూరప్ దేశాల మార్కెట్టులో ప్రవేశ పెట్టేందుకు వీలుగా ప్రస్తుతం వున్న అడ్డంకులను ఎత్తివేయవలసిందిగా భారత్ వాణిజ్య శాఖామంత్రి శ్రీ దినేష్‌సింగ్ సంపన్నమైన యూరప్ దేశాల నాయకులకు విజ్ఞప్తి చేశారు.

యూరప్ దేశాల ప్రత్యేక సమాలోచనల సమావేశంలో ప్రసంగిస్తూ వాణిజ్యం బాగా చేస్తున్న దేశాల విధానాలు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులు పెంపు చేసేందుకు వీలుగా లేవని శ్రీదినేష్‌సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పనూరు చేస్తున్న సుంకాలు పారిశ్రామిక దేశాలకు లాభకరంగా వున్నాయి. అయితే బలహీనమైన దేశాల సమస్యలు పరిష్కారం కాలేదని శ్రీ సింగ్ అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ముఖ్య ఎగుమతులైన తొలి. జనపనార వస్తువులు. వీటి వస్తువులపైవున్న సుంకాలు యూరప్‌లో యథాతథంగా వున్నాయని అన్నారు.

సంపన్న దేశాలు ఉత్సాహంతో పని చేస్తేనే నూతన ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుంది. అవసరమయిన సహకారాన్ని అందచేయటంలో రెండవ అంక్టాడ్ (వాణిజ్య. అభివృద్ధిపై ఐక్యరాజ్య సమితి దేశాల సమావేశం) పూర్తిగా విఫలమయింది. అభివృద్ధి చెందుతున్న దేశాల నత్వర సమస్యల పరిష్కారం కొరకు న్యూఢిల్లీ అంక్టాడ్ సమావేశంలో పాల్గొన్న సంపన్న దేశాలు ఉత్సాహం చూపలేదని ఆయన అన్నారు.

హంగరీ మంత్రి కలకత్తా రాక

కలకత్తా జనవరి 29

హంగేరియన్ లోహ పరిశ్రమ, యంత్ర పరిశ్రమల శాఖామంత్రి డాక్టర్ జి. హోర్గాస్ నిన్న ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు.

ఆయన బెంగాల్ గవర్నర్ ధర్మవీరను కలుసుకొని పరస్పర ఆసక్తి దాయకమైన విషయాల గురించి చర్చించారు.

ఆయన ఫిబ్రవరి 1న మద్రాసుకు బయలుదేరేలోపు రాంచీ, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాన్ని సందర్శిస్తారు.

వియత్నాంలో ప్రతిష్టంభన

ఉథాంట్ వాఖ్య

ఐ రా స, జనవరి 28

పశ్చిమాసియా పరిస్థితి అణ్వాయుధదేశాల సర్వ యుద్ధానికి దారితీస్తుందనే అమెరికా అధ్యక్షుడు నిక్సన్ అభిప్రాయాలతో తాను ఏకీభవిస్తున్నానని అణ్వస్త్ర సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు.

వియత్నాంలో శాంతి పరిస్థితులు అభివృద్ధి చెందలేదని తూర్పు జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పేర్కొన్నారు. పారిస్ చర్చలలో ఒప్పందం కుదరటం చాలా కష్టమని, అందుకు దీర్ఘకాలం పడుతుందని అన్నారు.

పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ప్రపంచ అగ్రరాజ్యాలమధ్య సహకారం అవసరం. ఈ సహకారం అణ్వస్త్ర సమితి పరిధిలోనే జరగాలని ఉథాంట్ సూచించారు. అగ్రరాజ్యాలు నాలుగు తమలోతాము ఒక ఒప్పందానికి వచ్చినట్లయితే, త్వరలో సంతోషంతో సంప్రదించవలసి వుంటుందని అన్నారు.

నెడుమారంలో అగ్నిప్రమాదం

మదురై, జనవరి 29

రామనాథ్ జిల్లాలోని నెడుమారం గ్రామంలో గత శనివారంనాడు 125 గుడిసెలు అగ్నిప్రమాదంలో బుగ్గిఅయిన కారణంగా వెయ్యిమందికిపైగా ప్రజలు నిర్వాసితులైనారు.

ఈ ప్రమాదంలో నష్టపడిన ప్రతి కుటుంబానికి రు. 50 చొప్పున సహాయాన్ని అందజేయడానికిజిల్లాకలెక్టర్ రు. 3,700 మంజూరు చేశారు.

గృహాలు కోల్పోయినవారికి జాతీయ షెడ్‌లలో నివాసం ఏర్పాటు చేయబడింది.

ఆపండి

తీవ్రమైన తలనొప్పులను, యెముకల జలుబులను, పిండియుల నొప్పులను.

లిటిల్స్ ఓరియంటల్ బాం

తో ఆపండి



ఇండియాలో 80 సంవత్సరముల పైబడి వాడబడి, పరీక్షించబడి, ప్రశంసలు పొందినది.

IAM-LOB-1078

సోవియట్ యూనియన్ గురించిన విశేషాలు తెలిపే గ్రంథం

1. రష్యన్ స్వభావము -అలెక్సేయ్ తోల్‌స్తోయ్ 0-20
2. సోవియట్ విద్యాలయాలు - బోధనా సమస్యలు -మకరెంకో 3-00
3. లెనిన్ గురించి ఆత్మబంధువుల స్మృతులు 1-80
4. మధ్యఆసియాలో సోషలిజం -రోసల్యాకోవ్ 1-00
5. నా స్మృతిపథంలో లెనిన్ -క్లారాజెట్కిన్ 1-00
6. సోషలిజం.- వర్తమానం - భవిష్యత్తు - -మొమొజాన్ 0-20
7. హిప్నాస్ లోయ -లుక్నిట్‌స్కి 0-35

పోస్టేజి అదనం ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,

ఏలూరురోడ్, విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్ హౌస్,

సుల్తాన్‌బజారు, హైదరాబాద్.

ADMARK

యు. పి. ఎన్నికల రంగం

మళ్లీ మిశ్రమప్రభుత్వమే శరణ్యం

యు. పి. లో ఎన్నికలు దగ్గరపడి. ఎన్నికలప్రచార ఉధృతి పెరిగిన కొద్దీ రాష్ట్రంలో మళ్లీ ఏదో ఒక మిశ్రమ ప్రభుత్వం తప్పదని తేలిపోయింది.

అయితే. మిశ్రమ ప్రభుత్వాల ఏర్పాటు విషయంలో తమ పైఖరి ఏమిటో ఇంతవరకు ఏ పార్టీకూడా చెప్పటంలేదు. ఏది ఏమైనా రానున్న రోజుల్లో వారాల్లో యస్. యస్. పి; కమ్యూనిస్టు పార్టీ లవంటి చిన్నపార్టీలు చాలా ప్రముఖపాత్ర వహించగలదని భావించవచ్చు.

తమలో ఐక్యత వుందని కాంగ్రెస్ నాయకులు పైకి చెప్పుకున్నా రాష్ట్రం తిరిగి చూస్తే అది పట్టిదని ఎవరికయినా స్పష్టమవుతుంది. స్వాతంత్ర్యానంతరం అనధికార పార్టీగా కాంగ్రెస్ ఎన్నికల్లో తమపరిస్థితిని అభ్యర్థులమీద చూద్దామా? అంటే వారంతా సమర్థులు, మచ్చలేనివారు కాదు.

బడా వ్యాపార వర్గాల డబ్బు యీసారి కాంగ్రెస్ పార్టీ కేగాక, మరికొన్ని మితవాది పార్టీలకూడా లభించింది. ఈసారి కాంగ్రెస్ కున్న అవకాశం అల్లా ఒక్కటే. 1967 ఎన్నికల్లోమాదిరిగా కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువ ప్రజల్లో లేదు.

జనసంఘ్ నిర్మాణ రీత్యా బలపడింది. కాని, పదిమాసాల పరిపాలన కాలంలో రాజకీయంగా చాలా ప్రతిష్ట కోల్పోయింది. ప్రభుత్వ యంత్రాంగాన్ని పార్టీ స్వార్థానికి వాడుకోవటంలో జనసంఘ్ కాంగ్రెసును మించిపోయింది.

అన్నిటికంటే జనసంఘ్‌కు పెద్ద నష్టం కల్గించిన అంశం. భారతీయ క్రాంతి దళ్ ఆవిర్భావం. పోయినసారి కాంగ్రెసుకు ఓటు చేయటం మనస్కరించనిప్రజలు జనసంఘ్‌కు ఓటు చేశారు.

ఈసారి కాంగ్రెస్ వ్యతిరేక ఓటర్లలో హెచ్చు భాగం క్రాంతిదళ్‌వైపు మొగ్గుతున్నారు. ధనికరైతాంగంలో చరణ్‌సింగ్‌కు మంచిపలుకుబడి వుంది.

అనంతృప్తి జీవులైన రాజకీయ వాదులకు క్రాంతిదళ్ యిప్పుడు ఎట్టుగొమ్మగా వుంది. కాంగ్రెస్‌లోని తిరుగుబాటుదారులే గాక. యస్. యస్.పి. పి యస్. పి. జనసంఘ్‌లోని అసంతృప్తజీవులన్ని ఈపార్టీలో చేరుతున్నాయి.

వెనుకబడిన కులాల వారికి 200 టికెట్లు యిచ్చి చరణ్‌సింగ్ ఆ కులాల మద్దతుకూడా కొంత సంపాయించారు. అయితే ఈ పార్టీకి నిర్మాణ సౌష్టవం బొత్తిగా లేదు.

యస్. యస్. పి. విషయంలో రాష్ట్ర ప్రజల ఆశాభంగం పొందారు.

ఈ పార్టీని బలపర్చేవారిలో 30 శాతం ప్రజల బి. కె. డి లోకి పోయారు. మిగిలిన పార్టీ కూడా కుక్కలు చించిన విస్తరిలా తయారయింది. ప్రతిష్ట కోల్పోయిన జనసంఘ్, కాంగ్రెస్‌ల స్థానే వామపక్ష ఐక్య సంఘటనను నిర్మాణంచేసి. ఒక రాజకీయ శక్తిగా ముందుకు రావటంలో యస్. యస్. పి. పరాజయం పొందింది

నిర్దిష్ట రాజకీయ, ఆర్థిక కార్యక్రమంమీద కంటే, ఉద్రేకాలను పెంచే నినాదాలమీద ఈ పార్టీ నాయకులు ఆధారపడటం దీనికి కారణం.

పోయినసారికంటే కమ్యూనిస్టులలో ఈసారి విజ్ఞత. దూరదృష్టి పెరిగింది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఎన్నికల సర్దుబాట్లు చేసుకున్నాయి.

ఈ దఫా 30 స్థానాల్లో కమ్యూనిస్టులు గెలిచే అవకాశాలున్నాయి యస్. యస్. పి. తన బలాన్ని విలువుకుంటే కమ్యూనిస్టు - యస్. యస్. పి ల ఐక్య సంఘటన రాష్ట్రంలో బలమైన శక్తిగా రూపొందగలదు. రాష్ట్ర రాజకీయాల్లో అటువంటి సంఘటిత ప్రయోజనకరమైన పాత్ర నిర్వహించగలదు.

ఈ ఆశయం ఎంతవరకు నెరవేరుతుందనేది. కమ్యూనిస్టు, మార్క్సిస్టు యస్. యస్. పి. ల ప్రయత్నంమీద ఆధారపడివుంది.

పి.యస్.పి. పేరుకు పార్టీయేతప్ప, బలం స్వల్పం.

యస్. యస్. పి. నాయకుల్లో కుల తత్వం ప్రబలి, పార్టీని బలహీనం చేస్తున్నది.

కాంగ్రెస్‌తో మిలాఖత్‌కు కబీర్ అంగీకార

కలకత్తా, జనవరి 27

రాష్ట్రాలలోని ప్రస్తుత పరిస్థితిదృష్ట్యా మిశ్రమప్రభుత్వాల ఏర్పాటు అనివార్యమే గాక, రాజకీయఅవసరం కూడాయని బెంగాల్ లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ హుమాయూన్ కబీర్ యు. ఎన్. ఐ. కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

మధ్యంతర ఎన్నికల తరువాత లోక్‌దళ్‌తో కాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచటంలేదని పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు ప్రతాప్ చంద్ర చుందర్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అందులో తప్పేమి ఉందని ప్రశ్నించారు.

1967 కు పూర్వము తదుపరి కాంగ్రెసు అదే మాట చెప్పిందని, అయితే తదుపరి ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌తో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచిన విషయం ప్రజలకు తెలుసునని ఆయన అన్నారు.

మధ్యంతరఎన్నికలు జరుగుతున్న నాలుగు రాష్ట్రాలలో ఎక్కడ రాష్ట్రంలోనైనా సరే సుస్థిరమైన మెజారిటీని పొందగలిగితే తాను ఆశ్చర్య పడతానన్నారు.

బెంగాల్‌లో ఎన్నికల తరువాత కాంగ్రెస్‌తో కలో ప్రజాతంత్రపార్టీలు కలిసినట్లయితే స్థిరమైనమిశ్రమ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.

బెంగాల్లో జనసంఘ్ ఆర్భాటం

కలకత్తా, జనవరి 29

కాంగ్రెసేతర, కమ్యూనిస్టేతర మిశ్రమ ప్రభుత్వంలో జేరడానికి జనసంఘ్ సంసిద్ధంగా వున్నట్టు రాష్ట్ర జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ హరిపాద భారతి నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఏర్పడే పరిణామాలపై కూడా అది ఆధారపడి వుంటుందని ఆయన నిన్న ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

లోక్‌దళ్, పి. ఎస్. పి. ఎస్. ఎస్. పి. బెంగాల్ నేషనల్‌పార్టీ మొదలైన పార్టీలతో ఐక్య సంఘటనలో జేరడానికి జనసంఘ్ ఎటువంటి సైద్ధాంతిక ఆక్షేపాలు లేవని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ మధ్యంతర ఎన్నికలలో 67 మంది జనసంఘ్ అభ్యర్థులు పోటీచేస్తున్నారు. 1967 ఎన్నికలలో 49 మంది పోటీ చేయగా ఒకరు మాత్రమే గెల్చారు.

కైరో కారు ప్రమాదంలో డాక్టర్ సింగ్ మృతి

కైరో, జనవరి 28

అరబ్ దేశాల సంఘీభావ మహాసభ పాల్గొనేందుకు వచ్చిన భారతీయ ప్రతినిధి వర్గ సీనియర్ సభ్యుడు డాక్టర్ అహమద్ సింగ్. నేడిక్కడ జరిగిన కారు ప్రమాదంలో మరణించారు. డాక్టర్‌సింగ్‌పార్లమెంటు సభ్యుడు.

డాక్టర్ సింగ్ ప్రయాణం చేస్తున్న కారు జూరైల్ బ్రిడ్జికి గుద్దుకుని అయన అక్కడికక్కడే మరణించారు. డాక్టర్ సింగ్ కారు నడుపుతున్న పి. టి. ఐ విలేకరి కల్‌ప్రెడ్ లాఖరకు తీవ్రమైన గాయాలు తగిలాయి.

ప్రధాని సంతాపం

డాక్టర్ సింగ్ మృతిపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తన సంతాపాన్ని తెలియజేశారు.

భారతీయ స్వాతంత్ర్య చరిత్రలో సింగ్ ప్రధానమైన పాత్ర వహించాడని శ్రీమతి గాంధి సంతాప సందేశంలో పేర్కొన్నారు.

సంతాపం

న్యూఢిల్లీ, జనవరి 29

పార్లమెంటు సభ్యుడు డాక్టర్ అహమద్ సింగ్ మృతికి రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ సంతాప సందేశం పంపారు.

"ఒక గొప్ప దేశభక్తుని, పార్లమెంటేరియన్‌ను, ప్రజలందరి తరఫున స్వాతంత్ర్యానికి నిర్విరామంగా పోరాడిన వ్యక్తిని జాతీయ రంగంనుండి తొలగించింది డాక్టర్ అహమద్ సింగ్ మరణం" అని ఆ సందేశంలో తెలిపారు.

డాక్టర్ అహమద్‌సింగ్ కుటుంబానికి రాష్ట్రపతి హృదయపూర్వక సానుభూతిని ప్రకటించారు.

పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుని సంతాపం

డాక్టర్ అహమద్‌సింగ్ మరణం వ్యక్తిగతంగా తనకు నష్టమని పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జైల్‌సింగ్ అన్నారు.

అంతర్జాతీయరంగంలో భారతదేశంమైత్రి కొరకు గణనీయమైన సేవ చేసిన గొప్ప నాయకుణ్ణి కోల్పోయాం అని చెప్పారు.

ఇండోనేషియాలో భారతీయులపై ఆంక్షలు రద్దు

జకార్తా, జనవరి 29

ఇండోనేషియాలోని భారత పౌరులకు చెందిన అన్ని కంపెనీల, షాపుల ఎస్టేట్లను, పత్రాలను ప్రభుత్వ అజమాయిషీలో వుంచవలసిందిగా సుహార్తో ప్రభుత్వం చేసిన ఉత్తర్వును అధ్యక్షుడు సుహార్తో రద్దుచేశారు.

భారతదేశంతో సంబంధాలను అభివృద్ధి పరిచే దృష్టితో సుహార్తో పై ఉత్తరువును రద్దు చేసినట్లు నేడు అధ్యక్ష ప్రతినిధి తెలియజేశారు.

మలేషియా. ఇండోనేషియాల మధ్య వివాదం సందర్భంగా భారత్ - మలేషియాను బలపరచటంలో, ఉభయ దేశాలమధ్య సంబంధాలు చెడిపోయాయి.

1965 లో భారత్ పై ఖరీకి నిరసన తెలియజేస్తూ జకార్తాలో ప్రదర్శనలు జరగడం. ప్రదర్శకులు భారత రాయబార కార్యాలయాన్ని స్వాధీనం చేసుకోడం కళాంధ్ర పాఠకులకు విదితమే.

పై సంఘటనల దృష్ట్యా, భారత పౌరులకు వ్యతిరేకంగా సుకర్నో ప్రభుత్వం పై ఉత్తరువు జారీచేసింది.

హిందీ పరీక్షలలో కృతార్థులకు బహుమతులు

కార్యనిర్వహణ సిబ్బందికి ప్రభుత్వంచే ధనం మంజూరు

న్యూఢిల్లీ, జనవరి 27

హోమ్‌సహాయమంత్రిత్వశాఖ నిర్వహించే హిందీ సద్భోధన పరకంగ్రింద జరిగే పరీక్షలలో స్వంత ప్రయత్నంతో కృతార్థులయ్యే మూడవతరగతి కార్యనిర్వహణ ఉద్యోగులకు తన రూపేణా బహుమతులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం కొంత మొత్తాన్ని మంజూరు చేసింది.

మంత్రిత్వశాఖ విడుదలచేసిన సర్క్యులర్ ప్రకారం, ప్రబోధ్, ప్రవీణ్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి రు. 250 లు ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి 300 బహుమతిగా యివ్వబడుతుంది

ఈపథకం క్రింద హిందీ నేర్చుకుంటున్న వారికి మరికొంత ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వడం జరుగుతూంది. 1968 డిసెంబర్ నుంచి 1971 డిసెంబర్ వరకూ జరిగే పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే ఈ బహుమతులు వర్తిస్తాయి.

మెట్రిక్. ఇతర పరీక్షలలో హిందీకూడా రాసినవారు ఈ బహుమతులకు అనర్హులని సర్క్యులర్‌లో తెలియజేయబడింది.

మద్రాసు రేవుద్వారా విదేశీ వాణిజ్యం మందగింపు

న్యూఢిల్లీ, జనవరి 29

1967 - 68 ఆర్థిక సంవత్సరంలో మద్రాసు రేవు లాభాలు తగ్గాయి. అదే సంవత్సరంలో ఈ రేవు ద్వారా విదేశీ వాణిజ్యం తగ్గింది.

ఈ రేవుకు యింకా లాభాలు వస్తున్నా, వచ్చే లాభాలరేటుకంటే ఖర్చురేటు పెరిగింది. ఈ ఏడాది రేవు ఆదాయం 750.98 లక్షలు ఖర్చు 623.88 లక్షలు. 1966-67 లో ఈరేవుకు 1.86 కోట్లు లాభంరాగా ఈ ఏడాది రు. 1.27 కోట్లు మాత్రమే వచ్చాయి.

కువాయత్‌కు రు. 30 లక్షల ట్రాన్స్‌ఫార్మర్ల ఎగుమతి

—భారత్ కంపెనీకి ఆర్డర్లు

బొంబాయి, జనవరి 28

కువాయత్‌కు రు. 30 లక్షల ఖరీదుచేసే ట్రాన్స్‌ఫార్మర్లను సరఫరాచేసే ఆర్డర్‌ను భారతీయ కంపెనీ పొందగలిగింది.

అంతర్జాతీయంగా వచ్చిన 35 టెండర్ల పోటీని తట్టుకొని భారత్‌నుండి ప్రపథమంగా అత్యధిక సంఖ్యలో ట్రాన్స్ ఫార్మర్ల ఎగుమతికి ఖరారునామా పొందిన ఏకైక టెండరు యిదే.

క్రాంప్టన్‌గ్రీవ్స్ కంపెనీమేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. ఆర్. దేశపాండే పత్రికల వారితో హాట్లాడుతూ, వీరికి విర్జయించిన సమంజసమైన ధరలేకాకుండా. వినియోగదారులలో భారతీయ ఉత్పత్తులపట్ల ఏర్పడిన విశ్వాసం, భారతీయ కంపెనీలు విదేశాలతో సమతూకంగా యంత్రాల ఉత్పత్తులలో నైపుణ్యాన్ని ప్రదర్శించడం, అమ్మకం తరువాత కూడా భవిష్యత్తులోవానికి అవసరమైన సర్వీసు హామీయివ్వటం మొదలగు కారణాలవల్ల భారతీయ వస్తువులవైపు విదేశాలలో మొగ్గు చూపుతున్నారని అన్నారు.

కువాయత్ విద్యుత్. నీటిసరఫరా మంత్రిత్వశాఖ విద్యుదీకరణ పథకాన్ని చేపట్టింపని నిర్ణీత సమయానికి పరికరాల దిగుమతికి గట్టి ఏర్పాట్లు చేసుకున్నది అని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ మార్కెటులో ఇదివరకే భారతీయ కంపెనీలు తయారు చేసిన విద్యుత్ పరికరాలు. పంపులు అమ్ముడుపోతున్నాయి. సులేమియాకు అత్యవసరంగా మూడు ట్రాన్స్ ఫార్మర్లను ఎయిర్ ఇండియాద్వారా ఎగుమతి చేశాయి.

కేరళ భూసంస్కరణ బిల్లుకు త్వరలోనే కేంద్రం ఆమోదం

తిరువనంతపురం జనవరి 28

కేరళ భూసంస్కరణల బిల్లుకు కేంద్రం ఆమోదం రెండు మూడు రోజులలోగా లభించగలదని కేరళ రెవిన్యూమంత్రి శ్రీమతి గౌరీ భామన్ నేడు ఇక్కడికి ఢిల్లీనుండి రాగానే తెలిపారు.

భూములనుండి తొలగింపును ఆపుజేస్తూ కేరళప్రభుత్వం జారీచేసిన నోటీసు సవరణ బిల్లుకుకూడా కేంద్రం ఆమోదం తెలిపిందని ఆమె అన్నారు.

కేరళ రైతుల రుణ భారాన్ని తగ్గించే బిల్లు నుండిరైతులుతీసుకున్నాలదుమినహాయింపునివ్వలేదనీ బిల్లులో తెలిపిన అరు శాతం వడ్డీ కాకుండా 9 శాతంవుండాలని కేంద్రంసూచించిందని ఆమె అన్నారు. ఈ విషయంపై త్వరలోనే కేరళలో పర్యటించనున్న రిజర్వు బ్యాంకు గవర్నర్ ముఖ్య మంత్రితోచర్చించగలరని ఆమె చెప్పారు.

పత్తిపొలాల్లో క్రిమి సంహారానికి

25 విదేశీ విమానాల దిగుమతికి నిర్ణయం

బొంబాయి, జనవరి 26

ప్రస్తుత పంటకాలంలో మందులు చల్లే నిమిత్తం 25 కొత్త విమానాలను దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలో వుందని ప్రత్తి అభివృద్ధి ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ అవతార్‌సింగ్ నేడు యిక్కడ యు. ఎన్. ఐ. విలేకరికి యిచ్చిన యింటర్వ్యూలో తెలిపారు.

ఈ సంవత్సరం జూన్‌మాసంలోగా వీటిని దిగుమతి చేసుకోవడం జరుగుతుందనీ, వీటిలో వ్యవసాయానికి వినియోగపడే విమానాలసంఖ్య 59 కి పెరుగుతుందనీ ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతమున్న 34 విమానాలలో అవి ప్రభుత్వానికి చెందినవనీ, మిగతా విమానాలు సహకార సంఘాలు. ప్రైవేటు వ్యక్తులకు చెందినవనీ, కొత్తగా దిగుమతిచేయబడే వాటిలో నాలుగింటికి ప్రభుత్వం అర్థరు యిచ్చిందనీ మిగతా విమానాలు ప్రైవేటు వ్యక్తులు, సహకార సంఘాలు తీసుకుంటాయనీ ఆయన చెప్పారు.

ప్రస్తుత మున్న విమానాలలో 75 శాతం వని నిర్వహణకు ఉపయోగకరంగా ఉన్నాయనీ. ఇవి రోజుకు 65,000 యకరాలలో ప్రత్తిచేలపై క్రిమి సంహారక మందులను చల్లగలవనీ. దేశంలో వున్న 200 లక్షల ఎకరాలలో ప్రత్తిసంట కలదనీ ఆయన అన్నారు.

జోర్డాన్‌కు సోవియట్‌నిపుణులు

అమ్మాన్, జనవరి 29

సోవియట్ నిపుణులను ప్రథమంగా జోర్డాన్‌లోనికి తీసుకు రావడానికి ఉద్దేశించిన అభివృద్ధి ఒప్పందాన్ని జోర్డాన్‌జాతీయ ఆర్థిక వ్యవహారాల మంత్రి మిజాం షరాబి నిన్న ప్రకటించారు.

వాణిజ్య మార్పిడుల పెరుగుదల, అభివృద్ధి పథకాలలో సహకారానికి సంబంధించిన రెండు ఒప్పందాలపై తను సంతకాలు చేశానని మాస్కో నుండి తిరిగివచ్చిన తరువాత ఆయన చెప్పారు.

జోర్డాన్ తన జల, ఖనిజ వనరులను వెలికితీయటంలో సోవియట్ నిపుణులు సహాయపడతారని ఆయన చెప్పారు. జోర్డాన్‌లో పనిచేయబోతున్న తొలి సోవియట్ సాంకేతిక నిపుణులు వీరే అవుతారు.

మద్రాసు బెంగుళూరు మైక్రోవేవ్‌లింక్‌కు ప్రారంభోత్సవం

బెంగుళూరు, జనవరి 28

రైల్వేల అవసరాల నిమిత్తం మద్రాసు, బెంగుళూరు మైక్రోవేవ్ లింక్‌కు దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ వి.టి నారాయణ నేడు ప్రారంభోత్సవం గావించారు.

ఆసియాలోని మైక్రోవేవ్ ప్రాజెక్టులలో కెల్లా అతి పెద్దదైన రెండవ పథకం యిది.

గత నెల తొలిరోజుల్లోనే మద్రాసు - విజయవాడ మైక్రోవేవ్ లింక్ మొదటి పథకం పూర్తిఅయింది.

రు. 15 లక్షల ఖర్చులో వచ్చే మార్చిలోగా పూర్తి అయ్యే ఈ ప్రాజెక్టువల్ల దక్షిణ రైల్వే డివిజన్‌లోని ప్రధాన కేంద్రాలైన గుంతకల్, మైసూర్, ఒల్వర్‌కోట్, తిరుచిరాపల్లి, మద్రాసు లను టెలిఫోన్, టెలిసిండర్ల సంబంధాలు ఏర్పరుతాయనీ వీని ప్రధాన కేంద్రం మద్రాసులో వుంటుందని శ్రీ నారాయణ అన్నారు.

మద్రాసు బెంగుళూరు లైను అసమానమైనదనీ, ఎందుచేతనంటే ఈ లైనులోవున్న రిపీటర్ స్టేషన్లన్నీ కొండ ప్రాంతాలైన వల్లవరం, తిరుపతి, హార్‌స్లేనందిలో వున్నాయని ఆయన అన్నారు.

తుపాకులు. విపరీతమైన వర్షాలను కూడా తట్టుకునే విధంగా ఈ మైక్రోవేవ్ లింక్ ప్రాజెక్టువుంటుందనీ. ప్రస్తుత మున్న ట్రంక్ కమ్యూనికేషన్ పద్ధతి సమూలంగా తొలగించబడుతుందని శ్రీ నారాయణ అన్నారు.

మద్రాసు - బెంగుళూరు లైనులోని 120 చానల్స్‌ను ఒకేసారి తెరుచుకోవచ్చునని, ప్రస్తుత రైల్వే అవసరాలకు ఇది చాలా ఎక్కువేనని ఆయన అన్నారు.

ప్రస్తుతమున్న ట్రంక్ టెలిఫోన్ లైన్‌ను తంతి - తపాలాశాఖకు వప్పగిస్తామని, అందువల్ల ఆ శాఖకు కిరాయిరూపంలో చెల్లిస్తున్న మొత్తం, రైల్వే శాఖకు అదా కాగలదని ఆయన అన్నారు.

ఐరాసలో భారత్ నూతన రాయబారి న్యూయార్క్ ఆగమనం

బరాన, జనవరి 29

బరాసలో భారత నూతనరాయబారి శ్రీ సమరేంద్రనాథ్‌సేన్ నిన్న లండన్‌నుండి న్యూయార్క్ వచ్చారు. ఆయన తన నియామక పత్రాలను బరాన ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు రేపు సమర్పిస్తారు.

కార్మికుల వినిమయ సూచి పెరుగుదల

రాష్ట్రంలోని ముఖ్య కేంద్రాలలో

హైదరాబాదు, జనవరి 28

1968 నవంబరులో ఈ క్రింద తెలిపిన మాదిరిగా వివిధ కేంద్రాలలో కార్మికుల వినిమయ ధరలసూచి వుంది.

విశాఖపట్నాదులో 1943-44 లో కార్మికుల ధరల సూచి 100 పాయింట్లు కాగా 1968 లో 451 పాయింట్లకు పెరిగింది.

ఏలూరులో1935- 36 లో 100 పాయింట్లు కాగా, 1968 నవంబరులో 836 పాయింట్లకు పెరిగింది.

హైదరాబాదులో 1960 లో 100 పాయింట్లు కాగా, 1968 నవంబరులో 180 పాయింట్లు వుంది. హైదరాబాదులో 1943 లో 100 పాయింట్లు ప్రాతిపదికపై లెక్క వేసిన పక్షంలో 1968 నవంబరులో 316 పుంటుంది.

నిర్దుష్టమైన భారత అలీన విధానం

ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 29

భారతదేశ అలీన విధానం సరియైనదని రుజువైందనీ, లోగడ వివిధ కూటాలలో చేరిన దేశాలతోసహా అనేక దేశాలు అలీన విధానంవల్ల మొగ్గుచూపు తున్నాయనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

తన విదేశాంగ విధానం పూర్తిగా విజయవంతమైనదని నేను ఏ దేశం చెప్పుకోగలుగుతుందని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం ఇతర దేశాలతో మనకుగల మిత్రత్వాన్ని పటిష్టవంతం చేసుకోవడం, కొత్తగా మిత్రులను సంపాదించడంకోసం మనం కృషి చేస్తున్నామని ఆమె అన్నారు.

సర్వకాలాల్లోను జాతీయ ప్రయోజనాలను అంతర్జాతీయ శాంతిని ప్రధానలక్ష్యంగా వుంచుకొని కృషిచేస్తామని. రెండుకూటములుగా చీలిపోయిన ప్రపంచంలో అలీన విధానాన్ని అర్థం చేసుకోవడం సులువనీ, అనేక కూటములుగా విడిపోయిన ప్రపంచంలో అది యింకా సులువనీ ఆమె అన్నారు.

లండన్‌లోని 'ఇండియావీక్లీ' అనే వారపత్రికకు ప్రధాని ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పై విషయాలను ఆమె వెల్లడించారు.

చతుర్థ ప్రణాళికకు విదేశీ సహాయం, కాంగ్రెసు భవిష్యత్తు వగైరా వివిధ అంశాలపై ఇండియా వీక్లీ విలేకరి ప్రధానిని ప్రశ్నించారు.

విదేశీ సహాయం స్వీకరించడమని యివ్వాళే ఎలా ప్రకటిస్తామని, అయితే పరిస్థితులు ఆ విధంగా తయారైతే విదేశీసహాయంలేకుండానే ప్రణాళికలను పూర్తిచేసేందుకు పూనుకుంటామనీ అన్నారు. సహాయం ధర్మం ఏమీ కాదనీ, దుణంగా తీసుకున్న ప్రతిపైసాకు, డాలరుకు భారతదేశంలో నాలుగురెట్లు డబ్బు నేకరిందామనీ అన్నారు.

యంత్రసరికరాలు. సాంకేతిక సహాయం రూపంలో రుణాలు భారత్‌కు లభించాయనీ, వాటితో దేశంలో పరిశ్రమలు నిర్మిస్తున్నామనీ. భారతీయులకు శిక్షణ యిస్తున్నామనీ అన్నారు. ప్రతి ప్రాజెక్టులోను మా వాటా పెట్టబడుతుంది, సాంకేతిక విజ్ఞానం క్రమేణా వృద్ధి చెందుతున్నాయని ఆమె అన్నారు.

స్వావలంబన భారత్ లక్ష్యమనీ, అయితే పూర్తిగా విదేశీ సామగ్రి, సాంకేతిక నైపుణ్యం లేకుండా చేయడం స్వావలంబనకు అర్థం కాదనీ ఆమె అన్నారు. కాని ఇతరులపై ఆధారపడాలనే మనస్తత్వం పోడానికి కృషిచెయ్యాలని అన్నారు.

పారిశ్రామిక యంత్రాలను, సరుకులను భారత్ ఎగుమతి చేస్తోందనీ, విదేశీ సహాయం స్థానంలో ఎగుమతుల ద్వారా లభించిన అదాయాలను వినియోగించాలని వాంఛిస్తున్నామనీ, దౌత్య స్థాయిలో జరిగే అంతర్జాతీయ ఆర్థిక గోష్ఠులలో, అంక్టాడ్ మహాసభలో భారత్ ఇదే లక్ష్యాన్ని ప్రకటించిందనీ అన్నారు.

భారత సరిహద్దులో దుర్రాక్రమణ జరిగిన అనంతరమే, దేశంలో విపరీతంగా వర్షాభావం సంభవించడంతో, అంత క్రితం సాధించిన లాభాలు నాశనమైపోయాయి అన్నారు. అయినప్పటికీ, పురోగమించేందుకు తగినంతగా భారత్ కోలుకోగలిగిందని చెప్పారు. చతుర్థ ప్రణాళిక ఏప్రిల్‌నుండి ప్రారంభింపబడుతుందని అన్నారు.

కేరళ శాసన సభ్యుడు శ్రీ కున్హిరామన్ మృతి

కాలికట్, జనవరి 29

కేరళ మార్క్సిస్టుపార్టీ సభ్యుడు, శాసన సభ్యుడు శ్రీ ఎం. పి. కున్హిరామన్ స్థానిక వైద్య కళాశాల ఆసుపత్రిలో నేటి ఉదయం మరణించారు.

కొద్ది వారాలక్రితంఆయన లివర్‌లో జబ్బువల్ల ఆసుపత్రిలో చేరారు.

వ్యవసాయ విశ్వ విద్యాలయ నాల్గవ వార్షికోత్సవం

ఫిబ్రవరి 9 న

హైదరాబాద్, జనవరి 28

లియువతిలోని వ్యవసాయ విశ్వవిద్యాలయ కాలేజీలో వచ్చే ఫిబ్రవరి 9 వ తేదీన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ నాల్గవ వార్షికోత్సవం జరుగుతుంది.

ఉత్తీర్ణులయిన విద్యార్థులకు శ్రీమతి ఇందిరాగాంధి పట్టాలు ప్రదానం చేస్తారు.

సభకు రాష్ట్ర గవర్నర్ అధ్యక్షత వహిస్తారు.

అస్సాం వ్యాపారులపై తలకో రు. 500 "లెవీ"

కాంగ్రెస్ ఎన్నికల నిధి వసూలు తీరు

షిల్లాంగ్, జనవరి 29

ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచారం నిమిత్తం నిధులు వసూలు చేయడానికి అస్సాం కాంగ్రెస్ మంత్రులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

ప్రస్తుతం మధ్యంతర ఎన్నికలు జరుపుతున్న నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ ఎన్నికల నిధి వసూలుకు అస్సాం ముఖ్యమంత్రి చారిహో ఇటీవల ప్రముఖ వర్తకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన అస్వస్థులైన కారణంగా ఆ సమావేశం జరగలేదు.

అందువల్ల ఆర్థిక మంత్రి శ్రీ కె.పి. త్రిపాఠి జనవరి 14 న తన అధికార గృహంలో ప్రముఖ వర్తకులను కలుసుకున్నారు. షిల్లాంగ్‌లోని ప్రముఖ వ్యాపారులు దాదాపు అందరూ ఆ సమావేశానికి హాజరైనారు

వీళ్లలో కాంగ్రెస్ ప్రతిష్ట ప్రమాదంలోపడినదని, కాబట్టి వీళ్లు కాంగ్రెసు ఎన్నికల నిధికి "ఉదారంగా" విరాళాలివ్వమని ఆర్థిక మంత్రి వ్యాపారులను అడిగినట్లు తెలియవచ్చింది.

నిధుల వసూలుకు అధికార ఏజన్సీలు రంగంలోనికి దించ బడుతాయనుటలో సందేహమేమీ లేదు. కాంగ్రెస్ ప్రతిష్ట రక్షణకు ఆర్థిక మంత్రి డిమాండ్‌చేసిన మొత్తం కంటే, అధికారి ఏజన్సీలు రంగంలోనికి దిగడం వలన వ్యాపారులు ఎక్కువగా ఇచ్చుకోవలసి వుంటుంది.

ఈ విరాళం లాభదాయకమైన పెట్టుబడిగానూ పరిగణింపబడుతుందనటలో అయిన ఎటువంటి సందేహానికి తావియ్య లేదు.

లేనిపక్షంలో అమ్మకపుపన్ను తదితర పన్నుల వసూలుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించవచ్చు. అది వ్యాపారులకు మరింత కష్టం కలిగిస్తోంది. కాబట్టి కాంగ్రెస్ ఎన్నికల నిధికి తలకో 500 రూపాయలు ముట్టజెప్పవలసిందిగా ఆయన వ్యాపారులకు సలహా యిచ్చాడు.

ఆర్థికమంత్రి గృహంలో సమావేశమైన వ్యాపారులు ఈ సూచననే నుము ఇతను తెలిపారు. తదనుగుణంగా వెయ్యి రూపాయలనుండి వందరూపాయలవరకు "విరాళం" వసూలుచేయబడింది. సగటు విరాళం ఆర్థికమంత్రి డిమాండ్‌చేసినట్లు దాదాపుగా 500కు మించింది. ఈ విరాళాన్ని ముట్టజెప్పకున్న కొందరు వ్యాపారులు, ఆర్థికమంత్రి ఆవరణలో తమపై లెవీ విధించారని చెబుతున్నారు.

మొత్తం వసూలుచేసిన ధనం ఎంతో ఖచ్చితంగా తెలియనప్పటికీ అది కొంచెం పెద్ద మొత్తమేనని చెప్పబడుతున్నది

'న్యూఏజ్' నుండి

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ రద్దు

పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, జనవరి 29

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ను, మున్సిపల్ ఎరిపాలనా నిర్వహణకు న్యూఢిల్లీని ప్రత్యేక విభాగంగా కొనసాగించడాన్ని రద్దు చేయాల్సిన పరిపాలనా సంస్కరణల కమిషన్ సిఫారసు చేసింది.

మెట్రోపాలిటన్ కౌన్సిల్‌ను పునర్నిర్మించడానికి ఎక్కువ అధికారాల నిచ్చి కార్పొరేషన్ నిధులను దానికి అప్పగించాలని కమిషన్ అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి సమర్పించిన 10 వ నివేదికలో సూచించారు.

మెట్రోపాలిటన్ కౌన్సిల్‌సభ్యులసంఖ్యను 61 నుండి 63 కి పెంచాలని కమిషన్ ప్రతిపాదించింది. వారిలో 56 స్థానాలకు ఎన్నికయ్యే సభ్యులకు న్యూఢిల్లీ మున్సిపల్‌కమిటీచే నామినేట్ చేయబడేవారికి మూడుస్థానాలు, కంటోన్మెంట్‌బోర్డు నుండి ఒకరు, మూడు చట్టబద్ధ సంస్థలనుండి ఒక